కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 8 అక్టోబర్ 2025 | 16 పేజీలు




## మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాజన్న ఆలయ విస్తరణ

కలెక్టర్ ఎం.హరిత



2లో




# ఆ ముఠాదే దందా

### నియంత్రణ తప్పిన డ్రగ్ కంట్రోల్ అధికారులు

2లో

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: ఔషద నియంత్రణ అధికారులే నియంత్ర ణ తప్పారు.. తమని ఎవరు టచ్ చేస్తారు అనుకున్నారో ఏమోగానే, వారికంటూ ఏకంగా ఓ ముఠాతో పాటు ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసి మరి అధికారులు అవినీతి వసూళ్లకు తెరలేపారు.. దోచుకో దాచుకో, మూడు పువ్వులు ఆరుకా యలుగా విరాజిల్లుతున్న కరీం నగర్ జిల్లా ఔషద నియంత్రణ పరిపాలన (డ్రగ్స్ కంట్రోల్) కార్యాల యం అధికారులు లంచం తీసుకుం టుండగా, అవినీతి నిరోధకశాఖ(ఎసిబి) అధికారులు రెడ్ హా ్యండెడ్ గా మంగళవారం జిల్లా కేంద్రంలో పట్టుబడ్డారు.ఎంతో చాకచ క్యంగా అవినీతి వసూళ్లకు పాల్పడుతున్నా కొంతమంది అధికారులు ఏదో ఒకరోజు పట్టుబడతారని చెప్పడానికి ఈ సంఘటనే అద్దం పడుతుందనే చర్చ జిల్లాలో కొనసాగుతుంది..



# స్థానిక కలవరం

### అందరి చూపు 'హైకోర్టు' వైపే..

2లో

- స్థానిక సంస్థల ఎన్నికలపై నేడు విచారణ
- రిజర్వేషన్‌లు ఆమోదిస్తుందా...? ఎన్నికలకు బ్రేక్ వేస్తుందా..?
- తీర్పుపై సర్వత్రా తీవ్ర ఉత్కంఠ

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : అందరి చూపు హైకోర్టు వైపే ఉంది. బీసీ రిజర్వేషన్‌లపై హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు చెప్పడంతో అందరి దృష్టి హైకోర్టుపైనే ఉంది. బిసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. హైకోర్టులోనే ఈ రిజర్వేషన్ల విషయం తేల్చుకోవాలని చెప్పింది. దీంతో రిజర్వేషన్ల అంశం హైకోర్టుకు చేరింది. ఇప్పటికే ఈ రిజర్వేషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరుగ నుండడంతో ఏం జరుగుతోందోనని సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. హైకోర్టు రిజర్వేషన్‌లను ఆమోదిస్తుందా...? ఎన్నికలకు బ్రేక్ వేస్తుందా..? పాత పద్దతిలోనే ఎన్నికలు జరుగుతాయా అనే చర్చలు అంతట జరుగుతున్నాయి. హైకోర్టులో విచారణ నేపథ్యంలో అన్ని పార్టీల నాయకు లు, ఆశావహులు ఎలాంటి తీర్పు వస్తుందోనని ఎదురు చూస్తున్నారు. రిజర్వేషన్‌లు ఒకవేళ మారితే తమ పరిస్థితి ఏందని ఆశావహులు, నాయకులు ఆందోళనకు గురవుతున్నారు.





2లో

# భగ్గుమంటున్న దళితులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త : కాంగ్రెస్ పార్టీలో ఓ మంత్రి మరో మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో బగ్గు మన్న బాధిత మంత్రి సామాజిక వర్గం వారు మంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని, మంత్రి పదవిని నుండి తొలగించాలని అగ్రహం వ్యక్తం చేస్తూ జగిత్యాలలో సదరు మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.హైదరాబాదులో ఈనెల 5 ఆదివారం జూబ్లీహిల్స్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహిం చారు.

మంత్రి లక్ష్మణ్ కుమార్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అనుచిత వ్యాఖ్యలు

కంటతడి పెట్టుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్

మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని అవమానపరిచారు

మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడును మంత్రి పదవి నుండి తొలగించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్

జగిత్యాలలో మంత్రి ప్రభాకర్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం.. మాదిగలకు మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని దళితుల డిమాండ్...

# అందరి చూపు 'హైకోర్టు' వైపే....

– స్థానిక సంస్థల ఎన్నికలపై నేడు విచారణ

– రిజర్వేషన్‌లు ఆమోదిస్తుందా...? ఎన్నికలకు బ్రేక్ వేస్తుందా..?

– తీర్పుపై సర్వత్రా తీవ్ర ఉత్కంఠ

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త : అందరి చూపు హైకోర్టు వైపే ఉంది. బీసీ రిజర్వేషన్‌లపై హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు చెప్పడంతో అందరి దృష్టి హైకోర్టుపైనే ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. హైకోర్టులోనే ఈ రిజర్వేషన్ల విషయం తేల్చుకోవాలని చెప్పింది. దీంతో రిజర్వేషన్ల అంశం హైకోర్టుకు చేరింది. ఇప్పటికే ఈ రిజర్వేషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరుగ నుండడంతో ఏం జరుగుతోందోనని సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. హైకోర్టు రిజర్వేషన్‌లను ఆమోదిస్తుందా...? ఎన్నికలకు బ్రేక్ వేస్తుందా..? పాత పద్ధతిలోనే ఎన్నికలు జరుగుతాయా అనే చర్చలు అంతటా జరుగుతున్నాయి. హైకోర్టులో విచారణ నేపథ్యంలో అన్ని పార్టీల నాయకులు, ఆశావహులు ఎలాంటి తీర్పు వస్తుందోనని ఎదురు చూస్తున్నారు. రిజర్వేషన్‌లు ఒకవేళ మారితే తమ పరిస్థితి ఏందని ఆశావహులు, నాయకులు ఆందోళనకు గురవుతున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ జారీ చేసి రిజర్వేషన్‌లు కూడ ఖరారు చేయడం జరిగింది. ఒకవేళ హైకోర్టులో రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా తీర్పు వస్తే ఖరారు అయిన రిజర్వేషన్లు అన్నీ తారుమారు కానున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో అభ్యర్థుల ఎంపికపై పార్టీలు దృష్టి సారించాయి. ఇప్పటికే ఖరారు అయిన రిజర్వేషన్ల ప్రకారం బలమైన అభ్యర్థులను బరిలో దింపాలని ఆయా పార్టీల అగ్రనాయకులు పేర్లను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటికే జిల్లా అధికారులు ఎన్నికలను నిర్వహించేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నారు. జిల్లాలోని 12 జడ్పీటీసీ స్థానాల్లో ఎస్టీలకు ఒకటి, ఎస్సీలకు మూడు, బీసీలకు 5, జనరల్‌కు మూడు స్థానాలను కేటాయించారు. జిల్లాలోని 123 ఎంపిటీసీ స్థానాలకు సంబంధించి ఎస్టీలకు 7, ఎస్సీలకు 25, బీసీలకు 56, జనరల్ 35 స్థానాలను రిజర్వ్ చేశారు. జిల్లా చైర్మన్ ఎస్సీలకు కేటాయించారు. ఎంపిపిలకు రుద్రంగి ఎస్టీ జనరల్, ముస్తాబాద్ ఎస్సీ మహిళ, కోనరావుపేట ఎస్సీ జనరల్, వేములవాడ రూరల్ ఎస్సీ జనరల్, ఇల్లంతకుంట బీసీ మహిళ, బోయినపల్లి బీసీ మహిళ, గంభీరావుపేట బీసీ జనరల్, వేములవాడ అర్బన్ బీసీ జనరల్, ఎల్లారెడ్డిపేట బీసీ జనరల్, వీర్నపల్లి మహిళ జనరల్, చందుర్తి జనరల్, తంగళపల్లి జనరల్ కు రిజర్వ్ చేశారు. అలాగే 260 గ్రామ పంచాయితీ సర్పంచ్ స్థానాలకు ఎస్టీలకు 30, ఎస్సీలకు 53, బీసీలకు 101, జనరల్ 76 స్థానాలకు కేటాయించారు. గ్రామాలలో ఓటర్లు 3 లక్షల 53 వేల 321 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు లక్ష 70 వేల 772 మంది, మహిళలు లక్ష 82 వేల 559 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషుల కంటే మహిళలు అధికంగా ఉన్నారు.

# ఆ ముఠాదే.. దందా...

నియంత్రణ తప్పిన డ్రగ్ కంట్రోల్ అధికారులు

ఆ ముఠా చెప్పిన మందులు ఉండాల్సిందే

ఎసిబి చిక్కిన అవినీతి అధికారులు

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: ఔషద నియంత్రణ అధికారులే నియంత్రణ తప్పారు.. తమని ఎవరు టచ్ చేస్తారు అనుకున్నారో ఏమోగానే, వారికంటూ ఏకంగా ఓ ముఠాతో పాటు ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసి మరి అధికారులు అవినీతి వసూళ్లకు తెరలేపారు...దోచుకో దాచుకో, మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతున్న కరీంనగర్ జిల్లా ఔషద నియంత్రణ పరిపాలన (డ్రగ్స్ కంట్రోల్) కార్యాలయం అధికారులు లంచం తీసుకుంటుండగా, అవినీతి నిరోధకశాఖ(ఎసిబి) అధికారులు రెడ్ హ్యాండెడ్ గా మంగళవారం జిల్లా కేంద్రంలో పట్టుబడ్డారు..ఎంతో చాకచక్యంగా అవినీతి వసూళ్లకు పాల్పడుతున్నా కొంతమంది అధికారులు ఏదో ఒకరోజు పట్టుబడతారని చెప్పడానికి ఈ సంఘటనే అద్దం పడుతుందనే చర్చ జిల్లాలో కొనసాగుతుంది..

**రెండేళ్లుగా ఇదే అవినీతి:**

గత రెండేళ్లుగా కరీంనగర్ జిల్లా ఔషద నియంత్రణ పరిపాలన విభాగంలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ మర్యాల శ్రీనివాసులు,డ్రగ్ ఇన్స్పెక్టర్ కార్తీక్ భరద్వాజ్‌లు భారీగా అవినీతికి పాల్పడ్డట్లు ఆరోపణలు లేకపోలేదు. అసిస్టెంట్ డైరెక్టర్ పరిధిలో మొత్తం సుమారు 6000 పైచిలుకు పైగామందుల దుకాణాల ఉండగా అందులో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా దాదాపు 2300 మెడికల్ షాప్‌లు ఉన్నాయి...ప్రతి ఏడాది అన్ని మందుల దుకాణాల ఫార్మసిస్ట్‌ల నుంచి సుమారు 15వేల నుంచి 30వేల రూపాయలు లంచంగా డ్రగ్ కంట్రోల్ అధికారులు వసూలు చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.ఇక ఇవి కాకుండా నర్సింగ్ హోమ్ లు,పెద్ద మెడికల్ షాప్ ల నుంచి సుమారు లక్ష రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటిని బట్టి చూస్తే వీరిద్దరి సంపాదన నెలకు లక్షల్లో,సంవత్సరానికికోట్లలో ఉందని అర్థం అవుతుంది... ప్రత్యేక తనిఖీల పేరిట కూడా వసూళ్లకు పాల్పడుతున్నట్లు మెడికల్ షాప్ నిర్వా హకులు చెప్తున్నారు.. ముఠా చెప్పిన మందులే కొనాలి: డ్రగ్ కంట్రోల్ అధికారులు శ్రీనివాసులు, కార్తీక్ భరద్వాజ్ లు ఒక ప్రైవేట్ ముఠాను ఏర్పాటు చేసుకొని వసూళ్లకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.. అయితే ఆ ముఠా చెప్పిన కంపెనీ మందులను మాత్రమే మెడికల్ షాప్ ఫార్మాసిస్టులు తప్పనిసరిగా కొనుగోలు చెయ్యాలి,ఆ మందులు వారి దుకాణాల్లో ఉండాలి. లేకపోతే అధికారులు రంగంలోకి దిగి తనిఖీల పేరిట మెడికల్ షాప్ యాజమాన్యాలకు చుక్కలు చూపిస్తారు.వారి ముఠా మాట వినకపోతే,డ్రగ్ అధికారులు వెంటనే రంగంలోకి దిగి ఏదో ఒక్కటి సాకుగా చూపిస్తూ ఆ మెడికల్ షాప్ లకు జరిమానాలు విధిస్తూ,కేసులు నమోదు చేస్తుంటారు అనే విమర్శలు కూడా ఉన్నాయి...జిల్లా డ్రగ్ కంట్రోల్ అధికారులు ఎసిబికి పట్టుబడటంతో మందుల దుకాణాల యాజమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..ఇప్పటికైనా ఉన్నతాధికారులు వీరిద్దరి ఆస్తులపై పూర్తిస్థాయిలో విచారణ జరిపితే భారీగా అవినీతి ఆస్తుల చిట్టాలు మొత్తం బయటపడతాయనే చర్చా జిల్లాలో కొనసాగుతుంది...

# భగ్గుమంటున్న దళితులు

మంత్రి లక్ష్మణ్ కుమార్‌పై మంత్రి

పొన్నం ప్రభాకర్ గౌడ్ అనుచిత వ్యాఖ్యలు

కంటతడి పెట్టుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్

మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని అవమానపరిచారు

మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడును మంత్రి పదవి నుండి

తొలగించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్

జగిత్యాలలో మంత్రి ప్రభాకర్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం

మాదిగలకు మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ

చెప్పాలని దళితుల డిమాండ్...

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

కాంగ్రెస్ పార్టీలో ఓ మంత్రి మరో మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో బగ్గు మన్న బాధిత మంత్రి సామాజిక వర్గం వారు మంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని, మంత్రి పదవిని నుండి తొలగించాలని అగ్రహం వ్యక్తం చేస్తూ జగిత్యాలలో సదరు మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.హైదరాబాదులో ఈనెల 5 ఆదివారం జూబ్లీహిల్స్ లో ప్రాతికేయుల సమావేశం నిర్వహించారు. ఈ పత్రిక సమావేశానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తో పాటు మరి కొంత మంది హాజరయ్యారు. విలేకరుల సమావేశానికి అంత సిద్ధమై ఉన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కోసం అందరూ వేచి చూస్తున్నారు. ఇంతలోమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రి వివేక్ వెంకటస్వామి తో మనకు టైం అంటే తెలుసు మనకు జీవితం అంటే తెలుసు వాడు దున్నపోతు వాడికి ఏమి తెలుసు అని మాట్లాడడంతో ఒక్కడే ఉన్న కెమెరాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రి వివేక్ వెంకటస్వామి తో మాట్లాడిన మాటలు రికార్డు అయ్యాయి. దీంతో రికార్డ్ అయిన మాటలు బయటకు రావడంతో మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎస్సీ మాదిగ సామాజిక



వర్గానికి చెందిన వాడు కావడంతో ఎస్సీ సామాజిక వర్గం దళితులు అగ్రహం వ్యక్తం చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ పై సోషల్ మీడియాలో తో పాటు పత్రిక సమావేశం పెట్టి మండిపడుతున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దళితుడైన మంత్రుల లక్ష్మణ్ కుమార్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని మాదిగ సామాజిక వర్గాన్ని ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసే విధంగా మాట్లాడిన మంత్రిని వెంటనే మంత్రి పదవి నుండి తొలగించాలని, మంత్రి లక్ష్మణ్ కుమార్ కు క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తా వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం చేశారు ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ క్షమాపణలు చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి విషయం సోషల్ మీడియాలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కావడంతో దళిత సంఘాల నాయకులు దళితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియడంతో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు తెలిపి మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఫోన్ చేసి పూర్తి విషయం తెలుసుకోమని తెలిపారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఫోన్ చేసి పూర్తి విషయం తెలుసుకున్నాడు. ఇట్టి వివాదం పై ఎవరు తొందరపడవద్దని ఇట్టి వివాదాన్ని ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అప్ప చెప్పడం జరిగింది. నేడు బుధవారం హైదరాబాదులో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రి వడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఇద్దరిని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పిలిపించుకొని ఈ సమస్యను పరిష్కరించే అవకాశాలు ఉన్నాయి.

# సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహిం చాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించబడిన అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమన్వయంతో పనిచేయా లని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్సెస్, రవాణా, శిక్షణ, సామాగ్రి నిర్వహణ, ఖర్చుల పరిశీలన, పరిశీలకు లు, బ్యాలెట్ పేపర్ పోస్టల్ బ్యాలెట్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్ లైన్, ఫిర్యాదులు పరిష్కారాలు, ఓటర్ స్లిప్పుల పంపిణీ, నివేదికలు, వెబ్ కాస్టింగ్, ఫలితాల పర్యవేక్షణ అంశాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. ఈ విధులు కేటాయించబడిన అధికారులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలాంటి పొరపాట్లకూ తావు లేకుం డా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగు లు, సిబ్బంది ఎన్నికల ప్రచారాల్లో పాల్గొన రాదని, అటువంటి వారిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఇప్పటికే శిక్షణలో పూర్తి చేసామని, ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్స్ ల కొరత లేదని తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా సాగేలా సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ వెంకటేశ్వర్లు,జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు

# మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాజన్న ఆలయ విస్తరణ

జిల్లా కలెక్టర్ ఎం.హరిత

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధిపై అధికారులతో సమీక్ష

భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనుల పరిశీలన

వేములవాడ, ప్రభాతవార్త: దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను విటిఎడిఏ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఎం.హరిత అన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను కలెక్టర్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు కలెక్టర్‌కు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు, ఆలయ అర్చకులు, ఈవో రమాదేవి ప్రసాదం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ, అభివృద్ధిపై ఆలయ అతిథి గృహంలో విటిఎడిఏ, ఆలయ అధికారులు, అర్చకులు, ఆర్‌అండ్‌బి రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ విస్తరణ, అభివృద్ధిపై రూపొందించిన నమూనాను కలెక్టర్‌కు క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి విపులంగా వివరించారు. ప్రస్తుతం ఉన్న భవనాల కూల్చివేత పనులు, ప్రణాళిక ప్రకారం చేపడుతున్న చర్యలపై ఆరా తీశారు. కలెక్టర్ ఎం.హరిత



మాట్లాడుతూ రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు ముందు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం బీమేశ్వర ఆలయంలో భక్తుల సౌకర్యార్థం అభిషేకం, అన్న పూజ, కోడె క్యూలైన్లు, కౌంటర్స్, ప్రసాదం తయారీ విభాగం, నిత్య కళ్యాణం, సత్యనా రాయణ వ్రతం మండపం తోపాటు పలు ప్రదేశాలను ఆలయ అధికారులు, ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో కలెక్టర్ పరిశీలిం చారు. ఈ కార్యక్రమాల్లో ఆర్‌అండ్‌బి సిఈ రాజేశ్వర్ రెడ్డి, ఆలయ ఈఓ ఎల్.రమాదేవి, క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్‌అండ్‌బి ఈఈ నరసింహ చారి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ విజయప్రకాష్ రావు, విటిఎడిఏ సెక్రటరీ అన్సార్, ఆలయ అర్చకులు, అధికారులు తదితరులున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటేలా కృషి చేయాలి

**హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి**

**ముత్తారంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం**

**ముత్తారం, ప్రభాతవార్త:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలే నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ముత్తారం మండల కేంద్రంలో ఓ పంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తరువాత మొదటి సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోయిందని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. అమలుకు వీలుకాని హామీలు, మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో ఘోరంగా విఫలం అయ్యిందని, ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోలో 6గ్యారెంటీలు, 420 హామీలను వంద రోజుల్లో నెరవేరుస్తామని ప్రజలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని వారన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులు సర్పంచ్, ఎంపిటిసి స్థానికల్లో అధిక మెజారిటీతో గెలిచేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ బాకీ కార్డుతో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ మోసపూరిత హామీలను అర్థమయ్యే రీతిలో ప్రజలకు వివరించాలన్నారు. మళ్లీ బిఆర్ఎస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో పూర్వ వైభవంగా వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపిలు జక్కుల ముత్తయ్య, అత్తె చంద్రమౌళి, మాజీ వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు పప్పు చంద్రమౌళి, బండారి సుధాకర్, తిత్తుల శ్రీనివాస్, జక్కుల సదయ్య, నాంపాని సమ్మయ్య, కూరాకుల ఓదెలు అలువోజు రవీందర్, లింగం చిన్నమల్లయ్య, మెంత్రి నర్సయ్య తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## కిరాణా షాపులో చోరీ.. నగదు అపహరణ

**వెల్గటూర్,ప్రభాత వార్త :**



వెల్గటూర్ మండల కేంద్రంలోని ఓ కిరాణా దుకాణంలో చోరీ జరిగి,నగదు ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద గల బాలాజీ కిరాణా దుకాణం యజమాని రేణిగుంట ప్రసాద్ రోజూ వారిగా సోమవారం రాత్రి 8 గంటల సమయంలో తన షాపు మూసివేశాడు.తిరిగి ఉదయం షాపు తెరిచే సమయంలో డోర్ల తాళాలు పగలగొట్టి ఉండగా,దొంగతనం జరిగిందని గ్రహించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు.సీసీ కెమెరాల ఆధారంగా దొంగతనం జరిగిన తీరును పరిశీలిస్తే.. అర్ధరాత్రి 2 గంటల సమయంలో దుండగులు వెనక డోర్లు పగల గొట్టి షాపు లోపలికి ప్రవేశించి క్యాష్ కౌంటర్ లోని సుమారు పది వేను వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లారు.దొంగతనం చేస్తున్న దృశ్యాలు మొత్తం సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.నిందితులను త్వరలోనే పట్టుకుంటామని,బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తామని ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**వెల్గటూర్,ప్రభాత వార్త:**



దసరా పండుగ రోజున వెల్గటూర్ మండల కేంద్రంలోని దుబ్బల వాడ వద్ద బాటసారిని డీ కొట్టిన ద్వి చక్ర వాహనం.సంఘటనలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు.దసరా పండుగ రోజున వెల్గటూర్ మండల కేంద్రంలోని దుబ్బలవాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన బోగ మల్లన్న (46)(వెల్గటూర్) అనే వ్యక్తి చికిత్స పొందుతూ నేడు మృతి చెందాడు.మృతుడికి కుమార్తె,కుమారుడు ఉన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలి

**శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దు**

**ముత్తారం ఎస్ఐ ఎన్.రవి కుమార్**

**ముత్తారం, ప్రభాతవార్త:**



గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని ముత్తారం ఎస్ఐ ఎన్.రవి కుమార్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముత్తారం మండలం పోతారం గ్రామంలో మంగళవారం ప్రజలకు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడా ఎలాంటి గొడవలు జరగకుండా ప్రతి ఒక్కరూ సమయమనం పాటించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని, ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని, లేకపోతే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో విపిఒ శ్రావణ్ రెడ్డి, పోలీసు సిబ్బంది రాజు, సుమంత్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నగదు పట్టివేత

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో స్థానిక ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ సందర్భంగా పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మండల కేంద్రానికి చెందిన ఆరే మల్లారెడ్డి అనుమానాస్పదంగా కనిపించడంతో, అతని వద్ద సోదా చేయగా 80,000 రూపాయలు డబ్బులు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు మల్లారెడ్డికి చెందినవి అని ఆధారాలు అదు గగా అతడు ఎలాంటి రుజువులు చూపించలేదు.ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున ఆధారాలు లేకుండా నగదు డబ్బులు కలిగి ఉండటం ఎన్నికల నియమాల ఉల్లంఘన అవుతుంది కాబట్టి అతని వద్ద నుండి డబ్బులు సీజ్ చేసి, ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అయిన పెద్దపల్లి కలెక్టర్ కు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు

## అక్టోబర్ 12 నాటికి వీహబ్ నిర్మాణం పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



అక్టోబర్ 12 నాటికి వీహబ్ నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి రంగంపల్లి లోని వీ హబ్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో మహిళా వ్యాపార అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధి, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు వీ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు త్వరలో ప్రారంభించనున్నామని అన్నారు. వీహబ్ పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అక్టోబర్ 12 నాటికి గ్రామీణ అభివృద్ధి శాఖకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఒ ఎం. కాళిందిని,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించిన మహేష్ గౌడ్‌కు సన్మానం

**సన్మానించిన మంథని సిఐ రాజు**

**ముత్తారం, ప్రభాతవార్త:**




ముత్తారం మండలం సీతంపల్లి గ్రామానికి చెందిన గంట మహేష్ గౌడ్ గ్రూప్ 2 ఫలితాల్లో 143వ ర్యాంక్ సాధించి ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా సెలెక్ట్ అయ్యాడు. మంగళవారం మంథని పోలీస్ స్టేషన్‌లో మంథని సిఐ రాజు మహేష్ గౌడ్‌ను సన్మానించారు. పేద కుటుంబం నుండి వచ్చి చదువుల్లో సత్తా చాటడని, అతనిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు చదువుల్లో రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. మహేష్ సూపరింటెండెంట్ ఇంజనీర్ పెద్దపల్లిలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా గ్రూప్ 3 ఫలితాల్లో 21 ర్యాంకు సాధించాడు. ప్రిపరేషన్ సమయంలో మార్గదర్శిగా ఉన్న మహావాది సతీష్ కుమార్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## తాటి చెట్లను జెసిబి తో తొలగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త** మండలంలోని చిన్నకల్వల గ్రామంలోని ఎస్సారెస్పీ కెనాల్ ప్రక్కన, పెద్దమ్మ తల్లి దేవాలయం ముందు గల దాదాపు 30 పెద్ద తాటి చెట్లను చిన్నకల్వలోని వెంకటేశ్వర జిన్నింగ్ మిల్ యజమాని శ్రీనివాస్ రెడ్డి జెసిబి తో తాటి చెట్లను తొలగించాడని సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ కు చిన్నకల్వల గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సత్తయ్య ఆధ్వర్యంలో గౌడ సంఘం గీత కార్మికులు ఫిర్యాదు చేశారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా నాటిన చెట్లను ఎందుకు తొలగిస్తున్నారని అడిగితే దిక్కున్న చోట చెప్పుకొమ్మని బెదిరించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. మేరకు విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని సీఐ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు


**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో ట్రాక్టర్, బైక్ ఢీకొన్న సంఘటనలో రామగిరి రాకేష్, నరేష్ అనే ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు కాగా, ఒకరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని సోమవారం స్థానికులు తెలిపారు. జగ్గయ్యపల్లి గ్రామంలో నుండి గడ్డిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ను ఓవర్టేక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి ట్రాక్టర్ కింద పడింది. రాకేష్ కుడికాలు నుజునుజ్జయిందని, నరేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనం ద్వారా క్షతగాత్రులను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మోహన్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఇమ్మడిశెట్టి మోహన్ పటేల్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు వనమాల ప్రవీణ్ కుమార్ నియామకపు ఉత్తర్వులు అందజేశారు. మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా స్థాయి మున్నూరు కాపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు ఇమ్మడిశెట్టి మోహన్‌ని మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. తనను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ఇమ్మడిశెట్టి మోహన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు



# భీమారం, మేడిపల్లి మండలాల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపు..

**మేడిపల్లిభీమారం, ప్రభాతవార్త:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భీమారం, మేడిపల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం మేడిపల్లి మండల కేంద్రంలోని పీఎస్ఆర్ గార్డెన్స్ లో భీమారం, మేడిపల్లి మండలాల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలో బలహీన వర్గాలకు ఎన్నికల్లో పెద్దపీట వేస్తూ బీసీ రిజ ర్వేషన్లు కల్పించారని, తద్వారా అనేక మందికి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. గత 30 ఏళ్లుగా ఎస్సీ, ఎస్టీలు ఎదురుచూసిన వర్గీకరణను ప్రజా ప్రభుత్వం అమలు చేసిందని గుర్తుచేశారని రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఎక్కువ అవకాశాలు ఉంటాయని, రాబోయే పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తానని, అందరికీ అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు.ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేసి, కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని విప్ సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, వారి చెంతకు చేరువలో ఉండాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు, దిగజారి మాట్లాడే మాటలను పట్టించుకోకుండా ముందుకు



సాగాలన్నారు.పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని పునరుద్ఘాటిస్తూ, అభ్యర్థుల ఎంపిక ఖిసెలెక్ట్ అండ్ ఎలక్ట్ఖి పద్ధతిలో ఉంటుందని పేర్కొన్నారు. ఎవరి గౌరవానికి భంగం వాటిల్లకుండా చూసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కొత్త పాత తారతమ్యం లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయాన్ని సాధించాలని విప్ ఆది శ్రీనివాస్ కోరారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ కుమార్, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిచేపూరి నాగరాజు, మాజీ జడ్పీటీసీ కుందారపుజలెందర్, మండలాల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై దాడి సరికాదు

### ఈ దాడి న్యాయ వ్యవస్థపైనే దాడిగా భావిస్తున్నాం

### కోర్టులో విధులను బహిష్కరించి న్యాయవాదుల నిరసనలు



**కోరుట్ల, ప్రభాతవార్త :** సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి భారత న్యాయ వ్యవస్థపైనే జరిగిన దాడిగా భావిస్తున్నామని కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ అన్నారు. కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ పై సోమవారం జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి భారత న్యాయ వ్యవస్థపైనే జరిగిన దాడిగా భావిస్తున్నామని, ఇది భారత న్యాయ చరిత్రలో చీకటి రోజు ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య న్యాయ వ్యవస్థ కు మంచివి కావని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ సెక్రటరీ ఫసియోద్దీన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కడకుంట్ల సదాశివరాజు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఊరడి నరేందర్, రాసభక్తుల రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు మచ్చ వెంకటరమణ మూర్తి, బద్ది నర్సయ్య, సంగ విజయ్ బూరుగు గణేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గరుడ సేవ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా గరుడసేవ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహచారి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని ఊరేగించగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ గరుడ సేవకు పట్టణానికి చెందిన పాలెపు రాజేశ్వర శర్మ నర్మదా దంపతులు దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గోడిక రాములు, చిలువేరు విజయకుమార్, చిట్యాల పద్మ, ఆలయ ఈవో ఎం విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు



# బీసీ రిజర్వేషన్లను అడ్డు కోవద్దు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించడాన్ని అగ్ర కులస్తులు హైకోర్టులో అడ్డుకోవడం సరైంది కాదని మాజీ జడ్పీటీసీ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ అన్నారు. హైకోర్టులో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను హైకోర్టులో అడ్డుకోవడాన్ని నిరసిస్తూ చిగురుమామిడి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ అగ్రకులాలు జనాభా కంటే ఎక్కువ ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ అనుభవిస్తున్నారన్నారు. కేంద్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేసేటప్పుడు బీసీ నేతలు ఎవ్వరు కూడా అడ్డుకోలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడంలో కుట్ర చేస్తున్న పార్టీలు నాయకులు ఎవరైనా గానీ బిసి సభ్య సమాజం క్షమించబోదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ రామోజు రాజ్ కుమార్,!!వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి, జిల్లా కార్యదర్శి చెల్పూరి విష్ణుమాచారి తదితరులు పాల్గొన్నారు.




# కోరుట్ల వార్త



# మంత్రి అడ్లూరి పై పొన్నం చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ

**చెప్పాలి కోరుట్ల, ప్రభాతవార్త :**



హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో!! జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ సహచర రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్ మణ్ కుమార్ సకాలంలో హాజరు కాని సందర్భంగా!! లక్ష్ మణ్ కుమార్ పై అనుచితంగా!! అవహేళన చేస్తూ మాట్లాడిన మాటలను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోనగిరి మల్లారెడ్డిలు తీవ్రంగా ఖండించారు. మంగళవారం కోరుట్ల జేఏసీ కార్యాలయంలో పేట భాస్కర్ మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలు పొన్నం స్థాయికి తగవని అంచెలంచెలుగా ఎదిగిన తమరే దళితులను కించపరిచేలా మాట్లాడడం బడుగు బలహీన వర్గాల ఐక్యతకు విఘాతం అని అనుచిత మాటాలను వాపసు తీసుకొని బేషరతుగా అడ్లూరికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న పక్కనే వున్న మరో దళిత మంత్రి గడ్డం వివేక్ పట్టించుకోకుండా వ్యవరించడం సమంజసం కాదన్నారు. సహచర మంత్రి!! లక్ష్ మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పొన్నం విజ్ఞతకే వదిలేస్తున్నమని అన్నారు. ఇలాంటి చర్యల వల్ల రానున్న స్థానిక ఎన్నికలలో ప్రభావం పడుతుందని కాంగ్రెస్ పెద్దలు గమనించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు శనిగారపు రాజేష్, రాజయ్య, సాజిద్!! తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వన తడుపుల అంజయ్య మాట్లాడుతూ తన తోటి మంత్రి అయిన అడ్లూరి లక్ష్ మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పొన్నం ప్రభాకర్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆయనను మంత్రి పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని, మంత్రి అడ్డూరి లక్ష్ మణ్ కుమార్ కి క్షమాపలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకుంటే సమస్యను తీవ్రస్థాయికి తీసుకెళ్తామని, కింది స్థాయి నుండి అంచలంచలుగా ఎదుగుతు ప్రస్తుత మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్న ఒక దళిత వర్గానికి చెందిన మంత్రి అడ్డూరి లక్ష్ మణ్ కుమార్ ని కొందరు కావాలనే కించపరుస్తూ మాట్లాడు తున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనతడుపుల అంజయ్య, డాక్టర్ పేట భాస్కర్, మండల మాదిగ సంఘం అధ్యక్షులు ఎర్ర శంకర్, బడుగు భూమేష్, మారంపల్లి శ్రీధర్, బాబురావు, శనిగార అంజయ్య, నాయకులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో పెద్దపెల్లి ఎంసిహెచ్‌లో ప్రసవాలు




### మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి ఎంసిహెచ్‌ను సందర్శించి వైద్య బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో రికార్డు స్థాయిలో 250 ప్రసూతులు నిర్వహించినందుకు గాను కలెక్టర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్‌ని, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వాణి శ్రీ, ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్‌లను, ఆసుపత్రి గైనకాలజిస్టులు, అనేస్తేటిస్టులు, పీడియాట్రిక్, రేడియాలజీ వైద్యులను, ఓటి సిబ్బంది, లేబర్ రూమ్ సిబ్బందిని సన్మానించారు. జిల్లా ఆసుపత్రిలో గతంలో డెలివరీలు సరాసరి 147 ఉండగా, సెప్టెంబర్ నెలలో అత్యధికంగా ఆల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీలు జరిగాయని, ఈ సంవత్సరంలోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువులకు చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. గతం సరాసరి ఓపి నెలకీ 12571 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26730కి చేరుకుందని, దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబంధించిన ఓపి, చెవి ముక్కు గొంతు, డెంటల్, స్కిన్ ఓపిలు రెట్టింపు, కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయని తెలిపారు. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1142 ఉండగా, ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2280 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా ప్రజలు ఈ ఉచిత సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, డిఎం అండ్ హెచ్ఓ వాణిశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంపై ఎస్సీ ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు

గోదావరిఖని, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సి అభివృద్ధి వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఎస్సి మాదిగ, కుల వివక్షతతో అనుచిత వ్యాఖ్యలు చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు .సహచర మంత్రి అన్న ఇంగిత జ్ఞానం కూడా లేకుండా, ప్రజల్లో ఉన్నామనే సోయికూడా లేకుండా,ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరి,లక్ష్మణ్ కుమార్ ను మరో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దూషించడాన్ని, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ లు తప్పుపట్టారు, ఈ మేరకు మంగళవారం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఐఏఎస్ అధికారికి ఫిర్యాదు చేశారు, తక్షణమే సుమోటాగా స్వీకరించి మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంతో పాటు, సీఎం రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ, అసెంబ్లీ స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శి కి కూడా ఎస్సీ ఎస్టీ కమిషన్ పక్షాన వారి దృష్టికి తీసుకు వెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేశారు,

## మాదిగలను అవమానించిన మంత్రి పొన్నంను మంత్రి పదవి నుంచి తొలగించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాదిగలను అవమానించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది. జగిత్యాల జిల్లా కేంద్రం లోనీ తహసిల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్, ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను



దహనం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఆదివారం రోజున హైదరాబాద్ లోని "జూబ్లీహిల్స్" లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అయినా అడ్లూరి లక్ష్మణ్ ని కించపరుస్తూ మాట్లాడడాన్ని ఖండిస్తూ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు కాలయాపన చేయకుండా వెంటనే అడ్లూరి లక్ష్మణ్ గారికి అలాగే మాదిగలకు క్షమాపణ చెప్పాలి నేను ఏడేలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరింత ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం ఎమ్మార్పీఎస్, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, మాజీ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు దుమల రాజ్ కుమార్ హుమెన్ రైట్స్ రాష్ట్ర నాయకులు నక్క గంగారాం దుమల జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు, జిల్లా నాయకులు నక్క సతీష్,దుమల గంగాధర్, , నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లారపూ దివాకర్, కో ఇంచార్జి పోడేటి సునీల్, ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి చిర్ర లక్ష్మణ్, అర్బన్ మండల అధ్యక్షుడు బాబురావు గంగారాం, బాపురావు వంశీ,ఎలగందుల మోహన్, లింగంపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 12 నాటికి వీహబ్ నిర్మాణం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



అక్టోబర్ 12 నాటికి వీహబ్ నిర్మాణం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రంగంపల్లి లోని వీ హబ్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో మహిళా వ్యాపార అభివృద్ధి, నైపుణ్య అభివృద్ధి, ఆర్థిక సాధికారతను ప్రోత్సహించేందుకు వీ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు త్వరలో ప్రారంభించనున్నామని అన్నారు. వీహబ్ పెండిరగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అక్టోబర్ 12 నాటికి గ్రామీణ అభివృద్ధి శాఖకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిఆర్డిఓ ఎం. కాళిందిని,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండాల్సింది కాదు

### మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మంత్రి పొన్నం ప్రభాకర్ అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండాల్సింది కాదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొ న్నారుప్రజా జీవితంలో అభిప్రాయాలు వెల్లడించేటప్పుడు ఎవరైనా బాధ్యత యుతంగా వ్యవహరించాలి. పొన్నం ప్రభాకర్ మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని కించపరిచినట్లు సంభాషించ చటం దురదృష్ట కరం.అటువంటి వ్యాఖ్యలు చేసి ఉండాల్సింది కాదు..కొన్ని సందర్భాల్లో మాట జారవచ్చు.. ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడం హుందా తనం తెలియజేస్తుంది. సమాజంలోదళితులకు అగౌరం, అభద్రత రానివ్వకూడదు. పొన్నం ప్రభాకర్ తన వ్యాఖ్యలనువెనక్కి తీసుకుంటే గౌరవం ఉంటది. అన్నారుపొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు దురదృష్టకరం.బాధ్యతయుత పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా బాధ్యతతో భావాలు వ్యక్తం చేయాలి.దళిత సమా జాన్ని, నిమ్న వర్గాలను కించపరిచేవిదమైన భావాలు రాకుండా చూసుకోవాలి అన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం

ఓదెల ,ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి ఇన్చార్జి దుగ్గల ప్రదీప్ కుమార్ సూచన మేరకు మండల పార్టీ అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల మండల స్థాయి సన్నహాక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూవచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే దిశగా అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీలు, జడ్పిటిసిని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఓదెల మండల ప్రజలు భారతీయ జనతా పార్టీ ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో మనం మరింత కష్టపడుతూ ప్రజల మన్ననలు పొంది అత్యధిక స్థానాల్లో ఎంపీటీసీ , జడ్పిటిసి స్థానాన్ని రాష్ట్ర పార్టీకి కానుకగా ఇవ్వాలని దిశ నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్, తీర్థాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శులు మెరుగు సారంగం, మెడుదుల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, యాసం ప్రదీప్, కార్యదర్శి కొత్త శ్రీనివాసరెడ్డి, అది సతీష్, బోడకున్టు సతీష్, బూత్ అధ్యక్షులు కొండిల సాయి, సత్యనారాయణ, శంకరయ్య, గోపాల్ రెడ్డి, బేరం తిరుపతి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## కీటక జనిత వ్యాధులపై అవగాహన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాగినేడు, గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆశాలతో మంగళవారం సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఆశలు కనీసం 30 గృహాలు సందర్శించి దోమ లార్వా పెరుగుదల నిలువలను గుర్తించి, వాటిని తొలిగించుటకు అవగాహన కల్పించాలని అన్నారు. తొలిగించటకు వీలుగాని, వాడని నీటి నిల్వల యందు ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. జ్వరాల సర్వే నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.రాజమౌళి, డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ ఉదయ్, ఆశ నోడల్ సూపర్వైజర్‌లు, ఎఎన్ఎంలు, ఆశాలున్నారు.

## మంత్రి అడ్లూరిపై మంత్రి పొన్నం వ్యాఖ్యలు తగవు

### రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శోభారాణి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర సంక్షేమం శాఖ మంత్రి, దళిత నాయకుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఉద్దేశించి సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు తగవని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి అన్నారు.మంగళవారం తాటిపర్తి శోభారాణి విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ లోని ఒక కార్యక్రమానికి మంత్రులు ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి లు ముందుగా చేరుకుని సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇంకా రాలేదని ఆయన పట్ల మంత్రి ప్రభాకర్ ఏవైతే వ్యాఖ్యలు చేశారో వాటిని వెనక్కి తీసుకోవాలని ఆమె కోరారు.దళితుడు అయినందునేమంత్రి లక్ష్మణ్ కుమార్‌ను మంత్రి ప్రభాకర్ వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధితో పాటు సంక్షేమానికి పాటుపడుతూనే, ముఖ్యమంత్రి తనకు కేటాయించిన శాఖల పట్ల అధికారులతో నిరంతరం సమీక్షిస్తూ పనిచేస్తున్నారని శోభారాణి పేర్కొన్నారు.మంత్రివర్గ సభ్యులందరు కలిసికట్టుగా ఉండి ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతూ, ప్రతిపక్షాలకు దీటుగా సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతూ ఈ సమస్య ఇంతటితో ముగుస్తుందని భావిస్తున్నానని శోభారాణి ఆశాభావం వ్యక్తం చేశారు.

# జర్నలిస్టుల ఐక్యతతోనే యూనియన్ బలోపేతం

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్

మెట్ పల్లి టౌన్ ప్రభాతవార్త:

జర్నలిస్టుల ఐక్యతతోనే యూనియన్ బలోపేతం అవుతుందని మెట్ పల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మెట్ పల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యతతో యూనియన్ బలోపేతం అవుతుందన్నారు. జర్నలిస్టుల హక్కులను సాధించుకునేందుకు టీయూ డబ్ల్యూజే హెచ్143 యూనియన్ ద్వారానే సాధ్యమన్నారు. అనంతరం ఆర్ టివి రిపోర్టర్ గా నియమితులైన దూలూరి నరేష్ కు యూనియన్ సభ్యత్వాన్ని సభ్యులతో కలిసి అందజేశారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కాటం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరుగంటి విజయకుమార్, జిల్లా కార్యదర్శులు స్మరన్ బాబు, రత్నాకర్, క్లబ్



ఉపాధ్యక్షులు బెజ్జారపు రఘు, బండారి శివకుమార్, ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి దురిశెట్టి హరీష్, క్లబ్ గౌరవ సలహాదారు మ్యాడారపు మారుతి, బెజ్జారపు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థని కించపరిస్తే సహించేది లేదు

కంతి మోహన్ రెడ్డి

మెట్ పల్లి కల్చరల్,స్పోర్ట్స్:

రాజ్యాంగం ప్రకారం ఏర్పాటు అయిన న్యాయవ్యవస్థని కించపరిస్తే సహించేది లేదని మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధుల్ని బహిష్కరించారు. అనంతరం న్యాయవాదులు కోర్టు గేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, దేశ పౌరులు అందరూ న్యాయవ్యవస్థని గౌరవించాలని అన్నారు. వ్యవస్థని ఎవరు కించపరిచినా, కించపరిచేలా ప్రవర్తించినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. దేశానికి దశ, దిశ అయినా రాజ్యాంగాన్ని మరియు న్యాయవ్యవస్థని ప్రతి ఒక్కరం గౌరవించుకుంటూ



ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని హైకోర్టులో రిట్ పిటిషన్

టీపీసీసీ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణలో స్థానిక ఎన్నికల పోరు పై డైలమా నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఈనెల 8న బీసీ కోటాలో 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చే తీర్పుపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇదివరకే తెలంగాణలో స్థానిక ఎన్నికల నగారా మోగించి, ఎంపీటీసీ, జెడ్పి టిసి, గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో నువ్వా నేనా అన్న రీతిలో నెలకొన్న ప్రతిష్టంబన కు బుధవారం హైకోర్టు తీర్పుతో తెర పడనుంది. దీనిపై తాజాగా టీపీసీసీ సీనియర్ నాయకులు, హైకోర్టు న్యాయవాది కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మంగళవారం ఐ ఏ నెంబర్.21/2025.ఇన్ డబ్ల్యు పీ 30217/2025 ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడాన్ని సమర్థిస్తూ హైకోర్టులో మంగళవారం రిట్ ఫిషన్ దాఖలు చేసినట్లు ఆయన స్థానిక విలేకరులతో తెలిపారు., ఇట్టి రిట్ పిటిషన్ కేసు ద్వారా ఇంప్లిడ్ కావడం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుందనీ ఆజాద్ పేర్కొన్నారు. పిటిషనర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తరఫున హైకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్ గురువారం 8న తెలంగాణ హైకోర్టులో తమ వాదనలు వినిపించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## రామగుండం కమీషనరేట్‌లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, పోలీస్ అధికారులు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని సీపీ అన్నారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యబోధలను మనకు బోధించిన అమృత గ్రంథమని, ఆయన బోధనలు సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తాయని, మానవత్వం, సత్యం, ధర్మం విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహర్షి వాల్మీ అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఓ శ్రీనివాస్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్ కుమార్, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముని దర్శించుకున్న మాజీమంత్రి రాజేశం గౌడ్ కుటుంబ సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ మంత్రివర్యులు మరియు తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి పవిత్రమైన అయోధ్య శ్రీ రామ జన్మభూమి ఆలయాన్ని దర్శించుకున్నారు.భగవంతుడైన శ్రీరామచంద్రుని దర్శించుకోవడం తమ జీవితంలో అత్యంత పావనమైన క్షణమని రాజేశం గౌడ్ పేర్కొన్నారు. దేశ ప్రజలందరికీ ఆధ్యాత్మిక శక్తి, సద్గుణాలు మరియు న్యాయ ధర్మాలు ప్రసాదించే శ్రీరాముని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ దర్శన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా వ్యాపారవేత్త శ్రీ రాజేష్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. పవిత్ర అయోధ్యలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, శ్రీ రామ మందిర నిర్మాణ వైభవం చూసి స్ఫూర్తి పొందినట్లు వారు తెలిపారు.



# మెట్‌పల్లి వార్త

## వర్షపు నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు

మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



వర్షపు నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ తెలిపారు భారీ వర్షం కురుస్తున్నందున పలు వార్డులలో పర్యటించి జెసిబి ద్వారా మురికి కాలువలలో ఉన్నటువంటి చెత్తను, ప్లాస్టిక్ కవర్లను, బాటిల్స్ ను, మురుగును క్లీన్ చేయించడం జరుగుతుంది కమిషనర్ తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ... పలు వార్డులలో మెయిన్ డ్రైనేజ్ వర్షపు నీరు ఎక్కడ ఆగకుండా జెసిబి ద్వారా తీయించడం జరుగుతుందని మరియు వార్డులలో వర్షానికి విపరీతంగా మురికి కాల్వల వెంబడ గడ్డి పిచ్చి మొక్కలు పెరిగి పోవడం వలన పారిశుధ్య సిబ్బందిచే పిచ్చి మొక్కలను గడ్డిని తొలగించి మురికి కాలువలలో మురుగు తీయించడం జరుగుతుందని తెలిపినారు. ఎక్కడైనా మురికి కాలువకు సంబంధించిన సమస్యలు ఉంటే మున్సిపల్ సిబ్బందికి గాని సంబంధిత అధికారులు కానీ తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్,నరేష్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

మాజీ ఎంపిపి పాలెపు నీల

మెట్ పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, పొన్నం బేషరతుగా క్షమాపణ చెప్పాలని మెటుపల్లి మాజీ ఎం పిపి పాలెపు నీల అన్నారు. మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ..అడ్లూరి దళిత మంత్రి అని చిన్న చూపు చూడటం దళితులను కించపరిచినట్లే అని,మంత్రి పొన్నం అడ్లూరికి క్షమాపణ చెప్పాలని,లేదంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేస్తామని పేర్కొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామాయణ మహా కావ్య రచయిత వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ మహానీయుని చిత్రపటానికి అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అకౌంట్స్ ఆఫీసర్ రాజు , ఎ సి పి శ్రీ హరి , రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు , ఎ ఇ తేజస్విని, టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి మోనిక తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు భారం...వ్యాపారులకే వరం

సిరిసిల్ల ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం తో వంట సామాగ్రి నుంచి ఎలక్ట్రానిక్ వస్తువుల చాలా ధరలు తగ్గాయి.ఈ నిర్ణయంతో మధ్యతరగతి తో పాటు అన్ని వర్గాల్లో సంతోషాన్ని నింపింది.వివిధ స్లాబుల్లో మార్పులు చేయడంతో ధరలు తగ్గింపు పై చిరుద్యోగులు గంపడాశలు పెట్టుకున్నారు. అన్ని వర్గాల ప్రజల్లో సంతోషాన్ని నింపింది. సంస్కరణలతో చాలా వస్తువులు 0 పరిధిలోకి రావడం లేదా ఐదు శాతానికి తగ్గించడం వినియోగదారుడికి ప్రయోజనకరంగా మారింది. సెప్టెంబర్ 22 నుంచి నూతన పన్నుల విధానం అమ్మల్లోకి వచ్చినప్పటికీ రాజన్న సిరిసిల్ల జిల్లాలో వాహనాల ధరలు మినహా ఎలక్ట్రానిక్ నిత్యవసర సరుకులు వ్యాపారులు పాత ధరలతోనే విక్రయిస్తున్నారు. ఇప్పుడు విక్రయిస్తున్నవి పాత నిల్వలని వీటికి పాత శ్లాబులే వర్తిస్తాయంటున్నారు.సరికొత్త ఉత్పత్తులు వచ్చాక ధరలు తగ్గుతాయంటూ పలుచోట్ల వ్యాపారులు జీఎస్టి విషయంలో దాటవేత ధోరణి అలంబిస్తూ ప్రజలను దోచుకుంటున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పలువురు వ్యాపారులు జీఎస్టి వసూలు చేస్తున్న బిల్లులు ఇవ్వడం లేదు.వార్త బృందం ఓ దుకాణంలోకి వెళ్లి రిసిప్టులు అడుగుతే విక్రయాల తీరును పరిశీలించగా ఈ విషయం వెల్లడైంది.కొందరు వ్యాపారులు లక్షల పన్ను ఎగవేస్తూ భారీగా అక్రమార్జనకు పాల్పడుతున్నారు. కొత్త జీఎస్టీ విధానంతో స్టీల్ సిమెంట్ ధరలపై 28 శాతంగా ఉన్న పన్నును 18 శాతానికి కేంద్రం తగ్గించింది. రాజన్న సిరిసిల్ల జిల్లా మరియు ఇతర ప్రాంతాల్లో పాత ధరలకే స్టీల్, సిమెంటు విక్రయిస్తున్న వ్యాపారులు.అధికారుల పర్యవేక్షణ పెరిగితే ప్రజలకు మేలుజీఎస్టీ2.0 అమలు తీరుపై వాణిజ్య పన్నుల శాఖ పర్యవేక్షణ పెరిగితే వినియోగదారులకు మేలు జరగనుంది. ముఖ్యంగా జీఎస్టి పరిధిలోకి రాకుండా వ్యాపారులు సాగించే వారి విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించాలి జీఎస్టి తగ్గింపు ఫలాలను వినియోగదారులకు చేరేలా చర్యలు అధికారులు చేపట్టాలి జీఎస్టి తగ్గింపుతో నెలకు రూ.15 నుంచి 20 కోట్ల వరకు జిల్లాలో వినియోగదారులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉంటుంది.

## వైభవంగా గరుడసేవ మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గోవింద నామస్మరణ మార్మోగింది. గంభీరావుపేట మండలంలోని లింగన్నపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి గరుడసేవ మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గ్రామంలోని శ్రీ హరిహర దేవాలయం నుండి బయలుదేరిన స్వామివారిని పురవీధుల గుండా ఊరేగించారు. సేవ మహోత్సవం పురస్కరించుకుని దారి పొడవునా కోలాటాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి గరుడసేవ మహోత్సవంలో పాల్గొని మంగళహారతులు కట్నకానుకలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. బుధవారము తెల్లవారి జామున స్వామివారి రథోత్సవం జరగనుంది. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని ఆలయ కమిటీ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షి స్తున్నారు. బ్రహ్మోత్సవాలు సందర్భంగా గ్రామంలో జాతర సందడి నెలకొంది.

## వాల్మీకి జయంతి వేడుకలు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో వాల్మీ జయంతి వేడుకలు మంగళవారము ఘనంగా జరిగాయి. జయంతి పురస్కరించుకొని వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి వాల్మీకి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు మంద్ల బాలరాజు, ఉపాధ్యక్షులు మంద్ల రాములు లక్ష్మణ్ , భాను, స్వామి, నారాయణ, పెంటయ్య, నవీన్, రవి, శ్రీనివాస్, దినేష్, సాకేత్ లతోపాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరాముని దర్శించుకున్న మాజీమంత్రి కుటుంబ సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ మంత్రివర్యులు మరియు తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి పవిత్రమైన అయోధ్య శ్రీ రామ జన్మభూమి ఆలయాన్ని దర్శించుకున్నారు.భగవంతుడైన శ్రీరామచంద్రుని దర్శించుకోవడం తమ జీవితంలో అత్యంత పావనమైన క్షణమని రాజేశం గౌడ్ పేర్కొన్నారు. దేశ ప్రజలందరికీ ఆధ్యాత్మిక శక్తి, సద్గుణాలు మరియు న్యాయ ధర్మాలు ప్రసాదించే శ్రీరాముని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఈ దర్శన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా వ్యాపారవేత్త శ్రీ రాజేష్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## అధిష్ఠానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం

### రాష్ట్ర గీతా పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు హనుమాన్ల గౌడ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పార్టీ అధిష్ఠానం ఆదేశిస్తే జెడ్పిటిసి పోటీకి సిద్ధమని రాష్ట్ర గీతా పారిశ్రామిక సంఘ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కామారెడ్డి హనుమాన్ల గౌడ్ అన్నారు. మంగళవారము కాంగ్రెస్ అనుచర వర్గంతో గంభీరావుపేట మండలంలోని పలు గ్రామాలలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. గ్రామాలలోని పార్టీ నాయకులను కలిసి అభిప్రాయాలు తీసుకుని తనకు మద్దతు చేయాలని కోరారు. తన తండ్రి కామారెడ్డి రాజా గౌడ్ కాంగ్రెస్ పార్టీలో ఉండి బ్లాక్ ప్రెసిడెంట్ గా గ్రామ అభివృద్ధికి పార్టీకి చివరి శ్వాస వరకు ఎంతో కృషి చేశారన్నారు. అప్పటినుండి నేటి వరకు కుటుంబం అంతా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ప్రతి ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్నట్లు గ్రామాల వారిగా వివరిస్తూ మద్దతు చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై బుధవారము వెలువడే కోర్టు తీర్పు అనంతరం మండల స్థాయిలోని కాంగ్రెస్ మద్దతుదారులతో సమావేశం ఏర్పాటు చేసి జెడ్పిటిసి పోటీకి భవిష్యత్తు కార్య చరణ రూపొందించనున్నట్లు ఈ సందర్భంగా హనుమాన్ల గౌడ్ తెలిపారు.

## బగ్గు మంటున్న దళితులు

### మంత్రి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అనుచిత వ్యాఖ్యలు

### కంటతడి పెట్టుకున్న మంత్రి లక్ష్మణ్ కుమార్



మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని అవమానపరిచారు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడును మంత్రి పదవి నుండి తొలగించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్జగిత్యాలలో మంత్రి ప్రభాకర్ గౌడ్ దిష్టిబొమ్మ దహనంమాదిగలకు మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని దళితుల డిమాండ్.జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:కాంగ్రెస్ పార్టీలో ఓ మంత్రి మరో మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో బగ్గు మన్న బాధిత మంత్రి సామాజిక వర్గం వారు మంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని, మంత్రి పదవిని నుండి తొలగించాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ జగిత్యాలలో సదరు మంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.హైదరాబాదులో ఈనెల 5 ఆదివారం జూబ్లీహిల్స్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ పత్రిక సమావేశానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తో పాటు మరి కొంత మంది హాజరయ్యారు. విలేకరుల సమావేశానికి అంత సిద్ధమై ఉన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కోసం అందరూ వేచి చూస్తున్నారు. ఇంతలోమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రి వివేక్ వెంకస్వామి తో మనకు టైం అంటే తెలుసు మనకు జీవితం అంటే తెలుసు వాడు దున్నపోతు వాడికి ఏమి తెలుసు అని మాట్లాడడంతో ఒక్కడే ఉన్న కెమెరాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రి వివేక్ వెంకటస్వామి తో మాట్లాడిన మాటలు రికార్డు అయ్యాయి. దీంతో రికార్డ్ అయిన మాటలు బయటకు రావడంతో మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వాడు కావడంతో ఎస్సీ సామాజిక వర్గం దళితులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ పై సోషల్ మీడియాలో తో పాటు పత్రిక సమావేశం పెట్టి మండిపడుతున్నారు. గిత్యాల జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తా వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం చేశారు

## సిరిసిల్ల వార్త

## నెల రోజులు దాటిన.. ఆగని ఎగువ మానేరు పరవళ్ళు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



వరుస దాటిగా కురుస్తున్న వర్షాలకు నెల రోజులు దాటిన గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు పరవళ్ళు తొక్కుతుంది. నాన్ స్టాప్ గా కురుస్తున్న భారీ వర్షాలకు పల్వంచ వాగు ద్వారా వస్తున్న భారీ వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు పొంగి ప్రవహిస్తుంది. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రాజెక్టు విరామం లేకుండా మత్తడి దూకుతుంది. మత్తడి ద్వారా వస్తున్న వరద నీరు ప్రధాన రహదారిపై ప్రవహిస్తుండడం వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతున్నాయి. ప్రాజెక్టును వీక్షి ంచడానికి సందర్శకులు నిత్యం ప్రాజెక్టు వద్దకు వస్తుండడంతో ప్రాజెక్టు పరిసరాల్లో సందడి నెలకొంది.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని సీతారాం బజార్ లోని వెంకటేశ్వర ఆలయంలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. వేద మంత్రోత్సవాలతో గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ అలివేలు మంగతో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంను నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని మంగళహారతులు, కట్న కానుకలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. కళ్యాణ మహోత్సవంలో నా ఫ్రాక్ చైర్మన్ కొందూరు రవీందర్రావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ దగ్గరుండి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.

## కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన నాగరాజు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్,సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావును పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం నాగరాజు ప్రభలత మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.హైదరాబాద్ లోని నంది నగర్ కార్యాలయంలో కేటీఆర్ ను కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. అనంతరం శాలువాతో సత్కరించారు.గడ్డం నాగరాజు బి ఆర్ ఎస్ పార్టీ నుండి ఇల్లంతకుంట జడ్పీటీసి టికెట్ ఆశిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# మహనీయుడు వాల్మీకి మహర్షి



-కలెక్టరేట్లో ఘనంగా వాల్మీకి జయంతి

-పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మహనీయుడు వాల్మీకి మహర్షి అని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు.ప్రపంచానికి ధర్మం, న్యాయం, సత్యం, సేవా మార్గాలను చాటిన శ్రీ రామాయణ మహాకావ్య రచయిత, ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగాజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆ మహనీయుని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇతిహాస రామాయణ మహాకావ్యాన్ని గ్రంథం రూపంలో మానవాళికి అందించిన మహనీయుడు మహర్షి.అన్నదమ్ముల బంధాన్ని, ఇచ్చిన మాటకు కట్టుబడే విధానం, గురు భక్తి లాంటి ఆచరనీయమైన పద్ధతులను రామాయణం ద్వారా రచించారని గుర్తు చేశారు.ఈరోజు వాల్మీకి జయంతి సందర్భంగా, మనకు జీవిత పాఠాలను నేర్పిన రామాయణాన్ని గుర్తు చేసుకోవాలి అని పేర్కొన్నారు.వాల్మీకి రచించిన రామాయణం, మంచి మీద చెడు విజయం సాధిస్తుందన్న సందేశాన్ని అందిస్తుంది అని అన్నారు.ఇది కేవలం ఒక కథ మాత్రమే కాదు, ధర్మం, నీతి, స్నేహం, కుటుంబ విలువలను మనకు నేర్పే ఒక అద్భుత పాఠంలా ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతియేట అక్టోబర్ 7మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లు బిఎస్ లత, బి. రాజా గౌడ్, జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారిణి సునీత, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, డిపివో మదన్ మోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం సీ.జె దాడి ఘటనపై న్యాయవాదుల నిరసన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై జరిగిన దాడిని నిరసిస్తూ జగిత్యాల జిల్లా న్యాయవాదుల జేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి కోర్టు విధులను మంగళవారం బహిష్కరించారు. అనంతరం న్యాయవాదులు ర్యాలీగా బయలుదేరి తహసీల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ... సుప్రీంకోర్టులో జరిగిన ఘటనను రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. న్యాయవాద వ్యవస్థను బలోపేతం చేయడానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకొని రావాలని ఈ సందర్భంగా కోరారు. న్యాయవాద ముసుగులో ఉన్న చాందసవాదుల వల్ల న్యాయవ్యవస్థ భ్రష్టు పట్టిపోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టులో జరిగిన ఘటన ఒక చీకటి రోజుగా మిగిలిపోయిందని అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసులు నమోదు చేయాలని, అంతేగాక తన వెనకాల ఉన్న అసాంఘిక శక్తులను విచారణ సంస్థలు బయటకు తీయాలని డిమాండ్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బిరుదుల లక్ష్మణ్, ఎండీ సలీమ్, కూర్మాచలం ఉమా మహేష్, గుడికందుల మహేష్, చిర్ర దిలీప్, కరుణాకర్, పురుషోత్తం, అక్బర్, సంతోష్, రాజన్న, ఫజిల్, రవి, వెంకటేష్, నిఖిల్, సాయి, కిరణ్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామంలో వాల్మీకి బోయ సంఘం లో పవిత్ర రామాయణ ఇతిహాస రచయిత మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వాల్మీకి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు నియోజకవర్గ ప్రజలందరికీ వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జీవితం ఈ సృష్టి ఉన్నంత కాలం స్ఫూర్తినిస్తూనే ఉంటుంది.వాల్మీకి కీర్తిప్రతిష్టల్ని ఆయన జయంతి సందర్భంగా స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతం అని సామాన్య ప్రజలకు రామాయణం అర్థమయ్యే విధంగా రామాయణాన్ని రచించిన వాల్మీకిని అందరు గుర్తుంచుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో నాయకులు నక్కల రవీందర్ రెడ్డి భూపెల్లి శ్రీనివాస్ బోనగిరి నారాయణ నోముల శేఖర్ రెడ్డి ఎల్లల రాజిరెడ్డి కొట్టాల మల్లేశం పడిగేల స్వామి రెడ్డి శ్రీనివాస్ గౌడ్ స్వామి రెడ్డి లోక శేఖర్ ,గంగయ్య కుదిదేల పెద్ద గంగారం,చిన్న గంగారం,భోగ రాజం భోగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పాఠశాలల క్రీడలు ప్రారంభం

జగిత్యాల టౌన్ ప్రభత వార్త:




జగిత్యాల పట్టణం లోని వివేకానంద మినీ స్టేడియంలో జిల్లా స్థాయి పాఠశాలల క్రీడలు మంగళవారం అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్ ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మనసికొల్లసం శారీరక దారుఢ్యం పెరుగుతోందని ఆయన అన్నారు. .జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ఈ క్రీడలు అండర్ 14 మరియు 17బాల బాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, క్రీడలు నిర్వహించ బడునని, మొదటి రోజు అండర్ 17బాలికలకు కబడ్డీ ఖో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో 800మంది విద్యార్థిని లు పాల్గొ న్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా కార్య దర్శి చక్రధర్ రావు,పేట జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్, పేట జిల్లా కార్యదర్శి అశోక్, పీడీ లు క్రిష్ణ ప్రసాద్, శ్రీనివాస్, లక్ష్మి రామ్ నాయక్, అజయ్, కోటేశ్వరరావు ,సాగర్, మల్లీశ్వరి, వెంకట్ లక్ష్మి,పుష్పలత,వేణు,భాస్కర్ లు పాల్గొన్నారు.

## లలితామాత ఆలయంలో పౌర్ణమి సందర్భంగా వైభవంగా లక్ష్మీ సరస్వతి హోవనం

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**జగిత్యాల మండలం రూరల్ పొలాసలోని 108 శ్రీ చక్ర సహిత శ్రీ లలితామాత ఆలయంలో ప్రతి పౌర్ణమి నాడు యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆధ్యాత్మికతను చాటుతున్నారు పౌర్ణమి సందర్భంగా మంగళవారం శ్రీ లలితా మూలమంత్ర సహిత లక్ష్మీ సరస్వతీ హోవనం కార్యక్రమాన్ని వాస్తు శాస్త్రా పండితులు వేణుగోపాలా చార్య కౌశిక మంగళశాషణమూలతో బ్రహ్మశ్రీ తీగుళ్ల విష్ణుశర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు లోక కళ్యాణర్థమై పౌర్ణమి సందర్భంగా హోమాన్ని ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ వైభవంగా నిర్వహించారు సాయంత్రం ఆలయంలో ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో సౌందర్యలహరి, లలితసాహస్రణమా స్తోత్ర పారాయణం, మాణిద్వీప వర్ణన పారాయణం సుహాసినిలుభక్తితో శ్రీ చక్రాలకు కుంకుమ అర్చన చేశారు ఆలయ ఫౌండర్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో మాతలు, సుహాసినిలు, భక్తులు ఉటూరి కల్యాణి, పాంపట్టి సులోచన, రంగ స్వప్న, ఉటూరి అర్చన,ఎన్నం కిషన్ రెడ్డి,వెంకటేశం మహేందర్,సత్తయ్య పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## ఘనంగా మహర్షి వాల్మీ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగవారం మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అదికారులు, సిబ్బంది మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనకు నీతి, ధర్మం, కర్తవ్యబోధలను తెలియజేసే అమృత గ్రంథమని వారి బోధనలు సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తాయని మహర్షి వాల్మీకి బోధనలను ఆచరణలో పెట్టి సత్యం, నీతి మార్గంలో నడవలని ఆయన ఆశయాలను కొనసాగించడమే మ్నన ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని ఈ సందర్భంగా స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ బి డిఎస్పి వెంకటరమణ , సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ , అరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్ ,శ్రీధర్ , ఆర్ ఐ లు కిరణ్ కుమార్,వేణు, సైదులు, ఆర్ ఎస్ ఐ లు,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిపిని కలిసిన ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రాష్ట్ర నూతన డి.జి.పిగా నియమితులైన శివధర్ రెడ్డిని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలి పారు. హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయంలో మ ర్యాద పూర్వకంగా కలిసిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్‌ను ఆశ్రయించిన వృద్దు రాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :

జగిత్యాల పట్టణముకు చెందిన కట్లోరి అనసూయ (70) అనే వృద్దురాలు అనారోగ్యం తో భాద పడుతతున్నా కొడుకులు, కోడళ్ళు పట్టించుకోవడం లేదని ఆల్ సీనియర్ సిటిజెన్స్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది. ఈ మేరకు ఆర్డీవో మధు సూదన్ కు ఫిర్యాదు చేయగా అన సూయ కొడుకులు,కోడళ్ల పై వయోవృద్దుల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అలాగే జగిత్యాల రూరల్ మండలం అంత్రగామ కు చెందిన పోకల గంగమ్మ ఫిర్యాదు పై ఆమె నలుగురు కొడుకులకు సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో హరి అశోక్ కుమార్ కౌన్సి లింగ్ చేయగా వారు గంగమ్మ ను పోషిస్తామని సమ్మతి ఒప్పంద పత్రం అసోసియేషన్ కు అందజేసి వెంట తీసుకెళ్లారు. ఈ కౌన్సి లింగ్ లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా వాల్మీకి జయంతి

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

ఇతిహాసాలలో రామాయణానికి చాలా విశిష్టత ఉందని,ఈ వైభవాన్ని చాలా చక్కగా వర్ణించినటువంటి మహనీయుడు మహర్షి వాల్మీకి అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ.నరేందర్ రెడ్డి అన్నారు.వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేశారు. మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మహర్షి వాల్మీకి ప్రపంచానికి ఎంతో జ్ఞానాన్ని అందజేశారని తెలిపారు.బ్రహ్మ అవతారంలో ఉన్నటువంటి మహర్షి వాల్మీకి బోధనలను చాలా శ్రేయస్కరమైనవని, మానవాళికి గొప్పగా నిర్దేశిస్తుందని వారు గుర్తు చేశారు..వాల్మీకి బ్రహ్మ అవతారంలో ఉన్న వారిగా గుర్తించబడతాడని ప్రముఖమైన కావ్యమైన రామాయణాన్ని రచించి ధర్మం విధివిధానాలను,ధర్మం పాటించే బాధ్యతలను చాలా చక్కగా రూపొందించడమే కాకుండా శ్రీరాముని చరిత్రను చాలా చక్కగా వర్ణించడంలో వాల్మీకికి సాటి ఎవరూ లేరని కొనియాడారు.లవకుశలకు వాల్మీకి నిర్దేశించినటువంటి పద్ధతులను బోధించి తండ్రికి తగ్గట్టుగా తనయునిగా తీర్చిదిద్దారనీ అన్నారు.వాల్మీకి జయంతిని పురస్కరించుకొని ప్రాంగణంలో ఆయన విశిష్టతను తెలియపరచడమే కాకుండా రామాయణంలోని పలు పద్యాలను చాలా చక్కగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళా ఆటో డ్రైవర్లు ఆదర్శంగా నిలవాలి

## కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్

*కలెక్టరేట్,ప్రభాతవార్త:*

మహిళా ఆటో డ్రైవర్లు ఆర్థిక సాధికారత సాధించి తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా, శిశు వికాస కేంద్రంలో ఎలక్ట్రిక్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ పొంది ఉపాధి పొందుతున్న మహిళలతో కలెక్టర్, మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు విభిన్న రంగాలలో రాణించాలని, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థిక సాధికారత సాధించాలన్న ఉద్దేశంతో ఆటో డ్రైవింగ్ లో ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. అంతేకాకుండా వారికి ఉచితంగా ఆటోలు అందజేశామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళా ఆటో డ్రైవర్లు ఉపాధి పొందాలన్నారు.ఆటోలను కుటుంబ సభ్యులకు, ఇతరులు ఎవరికీ ఇవ్వరాదని అన్నారు. ఆటోలు కేటాయించిన మహిళలే నడుపుతూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఈ సమావేశంలో మహిళా ప్రాంగణం మేనేజర్ సుధారాణి,పాల్గొన్నారు.



# డా.రజనీ ప్రియదర్శినికి టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ కేర్ ఐకాన్ అవార్డ్

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

తెలంగాణాలో ఇన్ఫర్టిలిటీ వైద్య విభాగంలో అత్యుత్తమ సేవలు అందించినందుకు ప్రతిష్టాత్మకమైన టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ కేర్ ఐకాన్ అవార్డ్ 2025ను డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శిని అందుకున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో కరీంనగర్ రెనే హాస్పిటల్ యాజమాన్యం పేర్కొంది.టైమ్స్ ఆఫ్ ఇండియా వారు ప్రతి సంవత్సరం ఈ అవార్డ్స్ రాష్ట్ర స్థాయిలో వైద్య రంగంలో అత్యున్నత సేవలను అందించిన ప్రముఖ వైద్యులకు ప్రధానం చేస్తారు. కేవలం వైద్యమే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతు బాధ్యతను నిర్వర్తించే వారిని ఎంపిక చేయడం జరుగుతుంది. అందులో భాగంగా కరీంనగర్ కి చెందిన రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్మన్, ప్రముఖ వైద్య సంస్థ అయిన రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సీనియర్ వైద్యురాలు డా.బంగారి రజనీ ప్రియదర్శిని ఈ అవార్డ్ ను, సోమవారం తాజ్ డక్కన్ హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్ చైర్మన్ డా.నాగేశ్వర్ రావు చేతులమీదుగా అందుకున్నట్లు వెల్లడించారు.యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య సంతానలేమి అని వాటిని అధిగమించాలంటే ఆరోగ్యకరమైన జీవన విధానం, సరైన వ్యాయామం అవసరమని రజినీ పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం తన అత్తమ్మ కీ.శే.బంగారి లక్ష్మీ స్మారకర్థం పదిమంది దంపతులకు ఉచితంగా ఇన్ఫర్టిలిటీ వైద్యాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన తనకు ఈ అవార్డ్ రావడం ఎంతో సంతోషంగా ఉందని రజినీ ఆ ప్రకటనలో వివరించారు...ఈ సందర్భంగా రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా. బంగారి స్వామికి, రజినీ ప్రత్యేక అభినందలు తెలియజేశారు..




# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించాలి

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేందర్

*మానకొండూర్, ప్రభాతవార్త :*

తెలంగాణ హైకోర్టులో 42 శాతం బీసీ రిజర్వేషన్ లను వ్యతిరేకంగా అగ్రకులాల నాయకులు వేసిన పిటీషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండలం లోని వెల్ది, వేగురుపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బీసీ లు నిరసన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్ హాజరై మాట్లాడుతు బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్ ఆమోదం తెలపకుండా పెండింగ్లో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో జారీ చేసిందన్నారు. ఇది జీర్ణించుకోలేని అగ్ర కులాల నాయకులు జీవోను రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్ వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిసి రిజర్వేషన్లు కులాల వారికి ఏం పని అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు అమలు చేస్తే బీసీలు ఎదుగుతారనే అక్కస్సు తోనే రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. నేడు హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై తుది తీర్పు ఉన్నందున రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చేసిన పిటిషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ననూవాలా బాపురావు,కోలా రమేష్, అన్నపురం శ్రీనివాస్, తాళ్లపల్లి కొమరయ్య, పోచంపల్లి శ్రీనివాస్,పప్పు చంద్రయ్య,నగునూరి లక్ష్మణ్, మడ్డి చంద్రయ్య, నగునూరి కనకయ్య,పప్పు గట్టయ్య, తాళ్లపల్లి చంద్రయ్య,బత్తిని పరుశరామ్,తాళ్లపల్లి శ్రీనివాస్,పున్నం మల్లయ్య, కోట శ్రీశైలం, చింతకాయల సదయ్య, కోట పర్వతాలు, కోల రాజేశంపాల్గొన్నారు



# కరీంనగర్ వార్త

# బంధువుల నుండి చట్టబద్ధమైన దత్తత

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*




మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మానకొండూర్ మండలం చెంజర్లకు చెందిన పిల్లలు లేని దంపతులు వారి రక్తసంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులను తల్లిదండ్రులకు అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత మాత్రమే తీసుకో వాలన్నారు. బంధువులు, రక్తసంబంధీకుల నుండి దత్తత తీసుకోదలిస్తే జిల్లా పరిషత్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, శిశుగృహ మేనేజర్ తేజస్విని, ఎల్.సి.పి.ఓ రాజు పాల్గొన్నారు.

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వాల్మీకి మహర్షి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతితో పాటు ఉన్నతాధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ ఆదర్శమైన రామాయణం రచించిన వాల్మీకి సత్యం, ధర్మం, న్యాయం, సేవా వంటి విలువలను సమాజానికి చాటి చెప్పారని అన్నారు. సంస్కృత సాహిత్యంలో అయన సేవను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్,డీఆర్ఓ బి.వెంకటేశ్వర్లు,బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్,అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిజేఐ పై దాడి రాజ్యాంగం పై దాడి

## మతోన్మాద శక్తుల ప్రమేయంతోటే సిజేఐ పై దాడి

## ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని విజ్ఞప్తి

## యువ న్యాయవాది కనకం నరేశ్

*మానకొండూర్, ప్రభాత వార్త :*

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడి అప్రజాస్వామికమని ఇది ముమ్మాటికి రాజ్యాంగం పై దాడి అని యువ న్యాయవాది కనకం నరేశ్ అన్నారు సోమవారం భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు లో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై ఓ మతోన్మాది షూతో దాడికి దిగిన విషయం విదితమే ఈ నేపథ్యంలో యువ న్యాయవాది కనకం నరేశ్ మాట్లాడుతూ జస్టిస్ గవాయి దళితుడు అయినందునే ఈ దాడి జరిగిందన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించే దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సిజేఐ పైనే దాడి జరిగిందంటే దేశంలో కులవ్యవస్థ ఎంత బలంగా నాటుకుపోయిందో అర్థమవుతుందన్నారు. దేశంలో బిజేపి,ఆర్ఎస్ఎస్ తోనే భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్నారు. ఇది ఇలానే కొనసాగితే దేశంలో మళ్ళీ మనుస్మృతి ని అమల్లోకి తీసుకోస్తారన్నారు. ఈ నేపథ్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుల సంఘాలు మేధావులు సిజేఐ గవాయి కి మద్దతుగా నిలువాలన్నారు.



# మంత్రి పొన్నం అనుచిత వ్యాఖ్యలు సరికాదు..

## బేషరతుగా క్షమాపణలు చెప్పాలి..

## మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు రమేష్

*హుజూరాబాద్ టౌన్, ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్యంలో అంబేద్కర్ రాజ్యాంగ విధానాల వల్ల నాటి నుండి నేటి వరకు ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలకు ఆయన చలువ వల్ల ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఆగ్రవర్ణులు, ఎందరో సంపన్నులు ఉన్న పాలక ప్రభుత్వాలు రాజ్యాంగ రిజర్వేషన్లకు లోబడి ప్రభుత్వాల ఏర్పాటు జరిగినప్పుడల్ల అన్ని సామాజిక వర్గాలను పరిగణలోకి తీసుకుని మంత్రి వర్గంలో చోటు కల్పిస్తారు. మంత్రి వర్గంలోని సహచరులంత సమాజంలోని జనాలకు ఆదర్శంగా ఉండాలే తప్ప.. ఒక బిసి సామాజిక వర్గం నుండి క్యాబినేట్ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్, తన తోటి సహచర మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఒక మాదిగ వర్గానికి చెందిన వ్యక్తి కావడం వల్లనే సమావేశ మందిరంలో దున్నపోతు అని సంబోదించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని, వెంటనే మాదిగ జాతికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా మాదిగ హక్కుల దండోరా అధ్యక్షులు మాట్ల రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించినప్పటి నుండి మాదిగ జాతి ఆయనకు కీలకంగా పనిచేసిందని రమేష్ గుర్తు చేసారు. తోటి మంత్రిపై మరో మంత్రి వద్ద అసభ్యకరంగా మాట్లాడడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అధ్యక్షులు రమేష్ ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో గత 10 సంవత్సరాలుగా మాదిగలకు మంత్రివర్గంలో స్థానం లేదని, రాక రాక రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మాదిగలకు స్థానం వచ్చినందుకు పొన్నం ప్రభాకర్ జీర్ణించుకోలేకపోతున్నారని రమేష్ తన లేఖలో పర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడిన తీరు మాదిగ జాతి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, ఈ సంఘటనపై పొన్నంపై మాదిగజాతి, ఏఐసిసి అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని రమేష్ హెచ్చరించారు. బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఆయన నియోజకవర్గంలో మాదిగ దండోరా మోగించకతప్పదని రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా నాయకులు ఆకినపల్లి ప్రవీణ్, మాదిగ హక్కుల దండోరా నాయకులు అంబాల కుమారస్వామి, రాచమల్ల రమేష్, ఇల్లందుల సదానందం, దళిత సంఘాల నాయకులు మంద రాజేష్, పాతకాల రమేష్‌లు పొన్నం ప్రభాకర్ మాటలను తీవ్రంగా ఖండించారు.

# జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలలో ఘనంగా వాల్మికి జయంతి వేడుకలు..

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

ఈ సృష్టిలో ఎందరో మహానీయులు పుట్టిన పుణ్యభూమి భారతగడ్డ. ప్రపంచంలోనే ఈ దేశాన్ని దైవభూమిగా కొలుస్తారు. అలాంటి గడ్డపై రామయాణాన్ని రచించిన వాల్మికి జన్మించిన పుణ్యభూమి మనది. మంగళవారం వాల్మికి జయంతి సందర్భంగా జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీల కార్యలయాలలో మున్సిపల్ కమీషనర్లు మహ్మద్ అయాజ్, కెంసారపు సమ్మయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో వాల్మికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్లు మాట్లాడుతూ చరిత్ర పుటల్లోని మహానీయుల చరిత్రను నేటి భావితరం తెలుసుకోవడం పఠించడం ద్వారా ఎంతో స్పూర్తిని పొంది, వారు సన్మార్గంలో ప్రయాణించడం జరుగుతుందని, అప్పుడు యువత అనుకున్న లక్ష్యాలను సునయాసంగా సాధించగల్గుతారని మహ్మద్ అయాజ్, సమ్మయ్యలు అన్నారు. వాల్మికి గొప్ప రచయిత అని, పుట్టకతోనే రచయిత కాలేదని, ఆయన నిరంతర కృషి, దైవికంగా పొందిన కృప కటాక్షాలు సమాజంలోని అనాటి సమకాలని రుగ్మతలను వాల్మికిని గొప్ప రచయితగా మార్చాయన్నారు. ఒకప్పుడు పేరుగాంచిన దొంగగా ఉండి, సామాజిక స్పృహతో సమాజాన్నే మార్చే రచయితగా వాల్మికి ఎదగడం, ఆయన అడుగుజాడల్లో మనము, నేటి యువతరం నడవాలని కమీషనర్లు పిలుపునిచ్చారు. మేనేజర్లు రాజిరెడ్డి భూపాల్‌రెడ్డి, జెఎవో రాజశేఖర్‌రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, వంతడుపుల భాస్కర్, శ్రీనివాస్, ఆర్ఐ రమేష్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ మహేష్, సదానందం, శ్రీకాంత్‌లతో పాటు వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.





# కమలాపూర్ సమ్మక్క జాతర

## గుట్ట పరిసరాల్లో అక్రమ మట్టి దందా...

### -- అక్రమ మట్టి దందా పై కలెక్టర్ ఆదేశాలు...

### అధికారుల విచారణ

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండల కేంద్రంలోని సమ్మక్క జాతర గుట్ట పరిసర ప్రాంతాల్లో అక్రమ మట్టి దందా సాగుతోంది. స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి అధికార యంత్రాంగం పెద్దగా పట్టించుకోలేదు. అయితే ఇటీవల కలెక్టర్ ఆదేశాల మేరకు మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి తవ్వకాలు గుట్ట పరిసర ప్రాంతాల్లో సాగుతున్నాయని, సుమారు 5358 మీటర్ల మేర మట్టి దందా సాగినట్లు విచారణలో వెల్లడి అయింది. అధికారులు, స్థానికుల ఫిర్యాదులను పట్టించుకోకుండా ఉపేక్షించారని జాతర కమిటి విన్నవించుకుంది. ఈ అక్రమ మట్టి దందాకు కలెక్టర్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. పంచనామా వివరాలను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. మట్టి దందా చేస్తే టిప్పర్లు, జెసిబిసి సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులు స్థానికులకు మట్టి దందా పై ఫిర్యాదు చేయాలని, అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# వైభవంగా పోతిరెడ్డి పేటలో చండీయాగం

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:*

హుజూరాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామంలో పోచమ్మ తల్లి, బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్ల 5వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం దేవాలయ ప్రాంగణంలో వేద బ్రాహ్మణులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో చండీయాగం, కుంకుమ పూజ నిర్వహించారు. పోచమ్మ తల్లి దేవాలయ 5వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా దేవాలయ కమిటి భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లను చేసింది. వేద పండితులు డింగరి మణికంఠ పృథ్వీరాజ్ భాస్కర్, కృష్ణమాచార్యులు చండీయాగం నిర్వహించడమే కాకుండా, వాటి యొక్క పరమార్థాన్ని భక్తులకు వివరించారు. పోచమ్మ తల్లి విశిష్టత గురించి కృష్ణమాచార్యులు వివరించారు. మహిళా భక్తులచే కుంకుమ పూజ నిర్వహించిన అనంతరం గ్రామంలో పోచమ్మ తల్లి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. బుధవారం బోనాల జాతర నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటి తెలిపింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, సమ్మయ్య, శంకర్, మాజీ సర్పంచులు చందుపట్ల పరంధాములు, రావుల పుల్లాచారి, టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న, జూపాక కృష్ణమూర్తి, రాజేందర్, మామిడి రమేష్, చొల్లేటి హరి కిషన్, నాగరాజు, మంతెన సురేందర్, మంద సదాశివ రెడ్డి, భద్రయ్య, తాటికొండ సదానందం, శ్రీనివాస్, ఎలుకపల్లి మనీ, జూపాక రామన్న, రావుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



# మాజీ జెడ్పీటిసి బక్కారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ మాజీ ఎంపి వినోద్‌కుమార్

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాజా మాజీ జెడ్పీటిసి పడిదం బక్కారెడ్డి మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం ఆయన స్వగ్రామం కందుగుల గ్రామంలో రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ బక్కారెడ్డి



కుటుంబీకులను పరామర్శించారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపి నివాళులు అర్పించారు. బక్కారెడ్డి భార్య, పిల్లలు, కుటుంబీకులకు వినోద్‌కుమార్ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ బక్కారెడ్డి సుదీర్ఘ రాజకీయ చరిత్ర కల్గిన నాయకుడని, ప్రజాసంబందాలు కల్గిన నేత అని, ఆయన మౌనం రాజకీయ చతురతకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బక్కారెడ్డి హుజురాబాద్ ప్రాంతం నుండి అన్ని వర్గాల ప్రజలతో కలిసి, ఆయన చేసిన ప్రజాపొరాటాలు మరవలేనివన్నారు. రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన బక్కారెడ్డి రాజకీయంగా ఎన్నో పదవులు చేపట్టి ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని వినోద్‌కుమార్ కొనియాడారు. ఆయన వెంట రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మాజీ ఎస్సి కార్పోరేషన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్‌రెడ్డి, తక్కల్లపల్లి సంపత్‌రావు, కనుమల్ల గణపతి, సింగిల్ విండో అధ్యక్షులు కొండాల్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వ్యక్తి మృతి

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన పంజాల సాగర్ (45) ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృతి చెందిన సంఘటన జమ్మికుంట మండలంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... మృతుడు సాగర్ గ్రామంలో కిరాణా షాపు, ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం తన మోటార్ సైకిల్ పై జమ్మికుంటకు కిరాణా సామానుకు వెళ్తున్నానని, అలాగే ధర్మారంలో వరి చేను కోసేందుకు హార్వెస్టర్ గిరాకీ కోసం చూసి వస్తానని చెప్పి వెళ్ళాడని, ఈ క్రమంలో ధర్మారం శివారులోని ఎఫ్.సి.ఐ సమీపంలోని వరి చేను చూసి రైల్వే ట్రాక్ దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తు తెలియని రైలు ఢీకొని మృతి చెందాడు. మృతునికి భార్య మంజుల, కుమారుడు అరుణ్ కుమార్, కూతుర్లు ఉన్నారు. ఈ విషయమై రామగుండం జి.ఆర్.పి హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి ని వివరణ కోరగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# హాసిని కి కూచిపూడి లో వింద్రాణి అవార్డు

*హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

కూచిపూడి నృత్యంలో అత్యంత ప్రతిభ కనబరిచి హుజూరాబాద్ కు చెందిన పంజాల హాసిని కి ఇంద్రాణి 2025 అవార్డు లభించింది. లాస్య డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో చెన్నైలో నిర్వహించే జాతీయ స్థాయి శాస్త్రీయ నృత్య కళాకారుల పోటీలో వింద్రాణి అవార్డుకు హాసిని ఎంపిక అయినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈనెల 19న చెన్నైలో ఈ అవార్డును ప్రధానం చేయనున్నట్లు వారు తెలిపారు. వరంగల్ ఎన్.సి.ఎన్ కళాక్షేత్రంలో ఆమె గురువు కోంతం వెంకటేశ్వర్లు వద్ద నాట్యంలో శిక్షణ తీసుకుంది.



# మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. మహాకవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. మహాకవి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, మహాకవి వాల్మీకి హైందవ ధర్మానికి అతి ముఖ్యమైన గ్రంథం రామాయణాన్ని రచించారని, రామాయణ గ్రంథం ద్వారా అనేక విలువలను సమాజానికి అందించారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని అన్నారు.



మహాకావ్యం రామాయణాన్ని రచించిన మహాకవి వాల్మీకి జయంతిని పండగగా జరుపుకోవడం సంతోషకరమని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు కలెక్టరేట్ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 737వ రోజు కొనసాగిన లయన్స్ క్లబ్ నిత్య అల్పాహారం

సమాజ సేవలో లయన్స్ సేవలు అభినందనీయం

గవర్నర్ కోదండరాం

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా కోఆర్డినేటర్ బంక రామస్వామి సారథ్యంలో 737వ రోజు నిత్య అల్పాహారం కార్యక్రమం కొనసాగింది. నగరంలోని పేదలకు నిర్విరామంగా ఈ నిత్య అల్పాహార వితరణ చేపడుతున్నారు. దిగ్విజయంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అధ్యక్షులు వడ్లకొండ ఎల్లప్ప, కార్యదర్శి ముదతనపల్లి సారయ్య, కోశాధికారి రాజేంద్ర కుమార్ అధ్యక్షతన మంగళవారం సోమారపు భారతి సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకొని అల్పాహార వితరణ చేపట్టారు. ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ 320జీ గవర్నర్ సింహరాజు కోదండరాం, అతిథులు మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, హనుమండ్ల రాజిరెడ్డి మాట్లాడారు. రామగుండం లయన్స్ క్లబ్ శాశ్వత ప్రాజెక్టుల్లో భాగంగా ఈ ప్రాంత అంగ వికలాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేస్తున్నారని, మినరల్ వాటర్ ప్లాంట్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంత పేద ప్రజలకు నిత్య అల్పాహార వితరణ చేస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. సమాజ సేవలో 50 ఏళ్లుగా లయన్స్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, కజంపురం రాజేందర్, పి.మల్లికార్జున్, తానిపర్తి విజయలక్ష్మి గోపాలరావు, గుండా వీరేశం, గుండ రాజు తదితరులున్నారు.

## వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శప్రాయం

పెద్దపల్లి, ప్రభాతవార్త:




వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని పలువురు వక్తలు అన్నారు. వాల్మీకి యువజన సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలను పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ మానవ సమాజానికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించిన తొలి మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందన్నారు. పట్టణంలో వాల్మీకి గుడి లేదని, దాని నిర్మాణం కోసం ఎమ్మెల్యే విజయరామణ రావు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. క్రైజె.. శ్రీరామ్.. అనే నినాదం భారతదేశంలో కాకుండా ప్రపంచ దేశాల నోట పలికించిన ఘనత వాల్మీకి మహర్షికె దక్కుతుందన్నారు. హిందూ బంధువులందరూ ఈ వాల్మీకి మహర్షి జయంతిని ఒక పండుగలాగా జరుపుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతి, వర్ధంతి వేడుకలను సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సఫాయి కర్మచారి సంఘం పెద్దపల్లి సభ్యులు టాంక్ క్రైజెదేవ్, భంబక్ ప్రవీణ్, బిడ్లాన్ కిరణ్, టాంక్ సుఖ్ దేవ్, మానుపాటి రవి, చిందలియా రాధే శ్యామ్ తదితరులున్నారు.

## మంత్రులతో చర్చించిన పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామంలోని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు నివాసానికి రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం వచ్చారు. ఈ సందర్భంగా వారికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల గురించి, స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు పలు అంశాలపై మంత్రులతో ఎమ్మెల్యే విజయరమణ రావు చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## కెటిఆర్‌ను కలిసిన కోలేటి

గోదావరిఖని, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ మంగళవారం హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కెటిఆర్‌ను కలిసి ఎన్నికల విషయంపై చర్చించారు.

## సింగరేణి ఆర్జీ 1లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జీఎం డి.లలిత్ కుమార్ హాజరై వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి శ్రీ మద్రామాయణ ఆది కావ్యం వ్రాసారని, ఒక సాధారణ వ్యక్తిగా రత్నకరుడుగా కుటుంబాన్ని పోషించుటకు దారి దోపిడీలు చేస్తూ ఉండేవాడని, ఒక సందర్భంలో మహానుభావుల సాంగత్యంలో పరివర్తన చెంది తపస్సు చేసి గొప్ప మహానుభావుడుగా మారి శ్రీమద్రామాయణ కావ్యాన్ని వ్రాసాడని, ఈ వేడుకలను జరుపుకోవడం మనం కూడా ఆదర్శప్రాయంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజీఎం చంద్రశేఖర్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి క్రాంతి, ఏరియా ఇంజనీర్ రాంమోహన్, మోహన్ రావు, సీనియర్ పిఓలు హన్మంతరావు, శ్రావణ్ కుమార్, ఏఐటీయుసి జీఎం ఆఫీస్ ఇన్‌చార్జ్ రాజు తదితరులున్నారు.

## ఓదెలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

ఓదెల ,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే సత్యాన్ని నిరూపించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి, జన్మతః బోయవాడైన గురువు ఉపదేశం ఆయనను తరతరాలుగా లోకమంతా గౌరవించి పూజనీయ స్థానంలో నిలబెట్టింది వారన్నారు అందుకనే మన సాంప్రదాయాలలో తల్లి, తండ్రి, గురువు, దైవం అన్నారు సకల మానవాళికి ధర్మాన్ని సంపూర్ణంగా ఆచరించి చూపించిన శ్రీరాముని చరిత్రను 24 వేల శ్లోకాలతో శ్రీ రామాయణము మనకు అందించిన మహానుభావుడైన వాల్మీకి మహర్షి మన అందరికీ నిత్య పూజనీయుడు, స్మరణీయుడు అట్టి మహానుభావుని జయంతి ఉత్సవాన్ని శ్రీ వాల్మీకి జయంతిగా మంగళవారం ఓదెల గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పురోహితుని వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనముగా నిర్వహించారు ఈ కార్యక్రమములో పాల్గొన్న మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ వాల్మీకి మహర్షిని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి మాజీ ధర్మకర్త డాక్టర్ కే సతీష్ వాల్మీకి బోయ కుల సంఘం అధ్యక్షులు బోగె సదానందం సంఘం మాజీ అధ్యక్షుడు బోగె శంకర్ బాబు సంఘం సభ్యులు మీనుగు రమేష్, బోగే కుమార్, మండల రాజు బోగె శ్రీనివాస్, బోగె కుమార్ మండల శ్రీను, సోగల నవీన్ కుదుదల సతీష్, మీనుగు రాకేష్ ఓదెల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బకాయిలు చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యే కు వినతి..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని బెస్ట్ అవైలబుల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల



చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా రావాల్సిన బకాయిలు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వము బకాయిలు విడుదల చేయకపోవడం తమ పిల్లలను పాఠశాలలకు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రావటం తో, ఎస్ ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకొని వారితో మాట్లాడారు. పేరెంట్స్ ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ ను కలిసి వినతి పత్రం అందజేశారు.

## చీఫ్ జస్టిస్ గవాయ్ పై మతోన్మాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం!!

### జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి

తిమ్మాపూర్, ప్రభాత వార్త::

రాజ్యాంగ బద్ధమైన న్యాయవాద వృత్తిలో ఉన్న ఒక లాయర్ దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థకు భంగం కలిగే విధంగా భారతదేశ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సీజెఐ గవాయ్ పై షూ తో దాడికి యత్నించడం సిగ్గుచేటని అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో ఉన్మాదాన్ని నెత్తికెక్కించుకున్న మతోన్మాదులు, దళితులపై అనేక రకాలుగా అఘాయిత్యాలకు పాల్పడమే కాకుండా,వారిపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు.భారత రాజ్యాంగం మీద,మహనీయులు అంబేద్కర్ మీద చిల్లర ప్రజలను నెత్తికెక్కిం చుకున్నావని అంటూ ప్రధాన న్యాయ మూర్తిని ఉద్దేశించి మాట్లాడటం చూస్తుంటే ఆ లాయర్ ఎంత ఉన్మాది గా మారాడో తెలుస్తుందని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఈ విషయం పై స్పందించాలని ప్రధానన్యాయ మూర్తిపై దాడికి పాల్పడిన ఆలాయర్ ను న్యాయవాద వృత్తి నుండి శాశ్వతంగా తొలగించాలని,దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్ట్ ప్రధానన్యాయ మూర్తి పై దాడిచేయడం అంటే,దేశ న్యాయ వ్యవస్థ పై, ఈ దేశ రాజ్యాంగం పై దాడి చేసినట్లే అని అన్నారు. ఈ సంఘటన దేశంలోని అణగారిన వర్గాల మనోబావాలను ఎంత గానో గాయ పరుస్తుందని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వెంటనే నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలా ఆదేశాల మేరకు ఎల్ఎండి కాలనీ పోలీస్ స్టేషన్ లో మహిళలు బ్లూ కోట్స్ టీం ఎల్ఎండి కాలనీ పోలీస్ స్టేషన్ ప్రారంభించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని సుభాష్ నగర్ లో మహిళలందరికీ మహిళా బ్లూ కోల్ట్ సిబ్బంది మహిళలు, సైబర్ క్రైమ్ నేరాల మీద అవగాహన కల్పించారు. మహిళల కు సంబందించి ఏమైనా నేరాలు జరిగినపుడు మహిళా బ్లూ కోల్ట్ సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని ఎస్ ఐ తెలిపారు.



## మిగులు సీట్ల దరఖాస్తులకు గడువు పొడిగింపు

### ఇన్చార్జి ప్రిన్సిపల్ బ్రహ్మానందరెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి పట్టణంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో మిగిలిన సీట్ల భర్తీకి గడువును అక్టోబర్ 21 వరకు నవోదయ విద్యాలయ సమితి పొడిగించినట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ బ్రహ్మానంద రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు 2025 !!26 విద్యా సంవత్సరంలో 8వ తరగతి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 9వ తరగతి 11వ తరగతిలో ప్రవేశాలను కోరుతూ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు మీరు 2026 27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తారని పేర్కొన్నారు అర్హత కలిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## శతాధిక వృద్ధురాలు మృతి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలో శతాధిక వృద్ధురాలు మంగళవారం ఉదయం మృతి చెందినట్లు వారి కుటుంబీకులు తెలిపారు ఈ మేరకు శ్రీ గాధ మల్లమ్మ 110 సంవత్సరాలు వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందారు 110 సంవత్సరాలు ఆమె జీవించడం అరుదైన విషయంగా పేర్కొనవచ్చు వారి మృతి పట్ల చొప్పదండి పట్టణానికి చెందిన పలువురు నివాళులు అర్పించారు ఈ వృద్ధురాలు ఈ వృద్ధురాలు ఈ మూడు తరాలను చూశారు

## భజన మండలి కి టిటిడి ఆహ్వానం

చొప్పదండి ప్రభాతవార్త,



తిరుమల తిరుపతి దేవస్థానం అఖండ హరినామ సంకీర్తన లో బాగంగాచొప్పదండి హనుమాన్ సాయి భజనమండలికి ఆహ్వానం పంపారు. ఇందులో బాగంగాగురువారం హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొనాలని తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. ఈ నేపథ్యంలో భజనమండలి సభ్యులు తిరుమలకు బయలుదేరారు.సభ్యులు పిట్టల రఘు, దండె లింగన్న, చీకట్ల లచ్చయ్య, దూస రాము, పూదరి లస్మయ్య, నారాయణ, మంచికట్ల విఠల్ , గుర్రం చంద్రారెడ్డి, కొక్కుల వెంకన్న, చిలుకనూరి లక్షి మ్రరాజం, తదితరులు తిరుపతికి తరలి వెళ్లారు

## నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక తనిఖీ

### హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్

శంకరపట్నం, ప్రభాతవార్త:




నంబర్ ప్లేట్ లేని వాహనాలను ప్రత్యేక దృష్టి పెట్టి ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు హుజురాబాద్ రూరల్ సిఐ పుల్ వెంకట తెలిపారు. ప్రత్యేకత తనిఖీలు భాగంగా మంగళవారం కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టామని గంజాయి, నాటుసారా, మద్యం వంటి అక్రమ రవాణా అరికట్టేందుకు తనిఖీలు నిర్వహించామని, ప్రధాన రోడ్డు మార్గాలు, ముఖ్యమైన కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఉల్లంఘించిన వారికి చర్యలు తీసుకో వడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలో 22 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వాహన తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండించిన దొంత రాజయ్య

చొప్పదండి ప్రభాతవార్త,



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై న్యాయవాది దాడి చేయడానికి అంబేద్కర్ సంఘం కరీంనగర్ డివిజన్ అధ్యక్షుడు దొంత రాజయ్య తీవ్రంగా ఖండించారు. న్యాయవాదిపై చట్టపరమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు ఇది మనువాదల పన్నాగం అని అన్నారు

## ఘనంగా పద్మాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



కరీంనగర్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ చొప్పదండి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చైర్మన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు .భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని పలువురు కాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాంబరాజు పాఠశాల ఇన్చార్జి మెడిసిన్ భయ్యా సతీష్, శ్రావణ్ సంధ్య హసీనా శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**చొప్పదండి ప్రభాతవార్త,** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ మేరకు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్రెడ్డి నాయకులు ముద్దం తిరుపతి గౌడ్ పురం రాజేశం రాపల్లి ఐలయ్య నల్లల అఖిల్ వల్లాల కృష్ణ హరి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## దత్తాత్రేయ శర్మ గొప్ప ఆధ్యాత్మికవేత్త

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈ ప్రాంత ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించి, వేదాలను పఠించిన దత్తాత్రేయ శర్మ గొప్ప ఆధ్యాత్మికవేత్త అని మాజీ ఎంపి కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ఇటీవల మృతి చెందిన ప్రముఖ వేదపండితులు, పురోహితులు బ్రహ్మశ్రీ అవధానుల దత్తాత్రేయ శర్మ కుటుంబాన్ని ఆయన సందర్శించి పరామర్శించారు. ఆయన మృతి హుజురాబాద్ ఆధ్యాత్మిక లోకానికి ఎంతో తీరని లోటని అన్నారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో తనకు గల అనుబంధాన్ని ఆయన కుమారుడు భాస్కర్ శర్మతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ వెంట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పేరాల గోపాల రావు, వావిలాల ఖాదీ బోర్డు సభ్యుడు కట్టంగూరి రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి

అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అంజయ్య

చందుర్తి అక్టోబర్ 7 ప్రభాతవార్త:

మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన మంత్రి పొన్నం ప్రభాకర్ బేషరతుగా దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు క్షమాపణ చెప్పాలని అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షులు, రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దుమ్ము అంజయ్య మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ దళిత మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన వాక్యలు సరికాదని యావత్ మాదిగ జాతిని కించపరిచేలా మాట్లాడిన పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలనిడిమాండ్ చేశారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు24 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకుంటే మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో పొన్నం దిష్టిబొమ్మను దహనం చేస్తామని హెచ్చరించారు. మాదిగలకు డబ్బులు



పదవుల కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నం ప్రభాకర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తర్రే శంకరయ్య, లింగంపల్లి అర్జున్, లింగంపల్లి శంకర్, లక్ష్మీ నర్సింగరాజం, కొమ్ము పోశయ్య, నర్సయ్య, ముదిగంపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## ఆరోగ్య సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వహించాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత

చందుర్తి అక్టోబర్ 7 ప్రభాతవార్త:



ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆరోగ్యశాఖ అధికారిని రజిత అన్నారు. చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఆశాడే సందర్భంగా ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఇంటింటి సర్వే ద్వారా గర్భిణీ స్త్రీలను గుర్తించి, రిజిస్ట్రేషన్ చేయించడం, గర్భిణీ స్త్రీలను చెకప్ చేయించి ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాల కొరకు ప్రోత్సహించాలన్నారు. దీర్ఘకాల వ్యాధుల బీపీ, షుగర్, క్యాన్సర్ సంబంధిత వ్యాధుల తో బాధపడే వారిని గుర్తించి నమోదు చేసుకోవడం తో పాటు చికిత్స చేయించాలన్నారు.(టీబీ తో) దగ్గు,తెమడ రెండు వారాలకు మించి ఉన్న వారిని గుర్తించి తేమడా పరీక్షలు చేయించి చికిత్స అందించాలన్నారు. విష జ్వరాలతో బాధపడేవారి ని గుర్తించి రక్త పరీక్షలు చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంజలి డాక్టర్లు సంపత్ కుమార్, రామకృష్ణ, అనిత చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్‌పై దాడికి యత్నించిన న్యాయవాదిపై జీవిత కాలం నిషేధం విధించాలి

వేములవాడ, ప్రభాతవార్త:



సుప్రీం కోర్టులో కేసు విచారణ సమయంలో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై సోమవారం లాయర్ దయాస్ వద్దకు వెళ్లి షూ తీసి ఆయనపై విసిరేసిన న్యాయవాదిపై జీవిత కాలం నిషేధం విధించాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిసె సదానందం అన్నారు. దాడికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి, ప్రధాన ద్వారం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చీఫ్ జస్టిస్‌పై దాడి రాజ్యాంగంపై దాడి చేసినట్లేనని, భారత రాజ్యాంగ రక్షకుడైన చీఫ్ జస్టిస్‌పై దాడి పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కట్కం జనార్ధన్, క్రీడల కార్యదర్శి మనోహర్, నాగుల సత్యనారాయణ, విద్యా సాగర్, దేవేందర్, రాజు తదితరులున్నారు.

## ఉప సంఘం సమావేశం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర రెడ్డి భవనంలో ఉప సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తడిసెన సురేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సంఘం అభివృద్ధి కోసం చర్చించారు. శ్రీశైలం వారి ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాలు, అర్హులైన నిరుపేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కన్వీనర్ వెంకట్ రెడ్డి, సభ్యులు రవీందర్ రెడ్డి, రాధాకృష్ణా రెడ్డి, రాంరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులున్నారు.

## టీఎల్ఎం మేళాలో రాష్ట్ర స్థాయికి సనుగుల పాఠశాల

చందుర్తి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాలో చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల ఎంపికైంది, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో గీత నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన టి.ఎల్.ఎ మేళాలో సనుగుల ప్రాథమిక పాఠశాలకు ఆంగ్ల భాష టి ఎల్ ఎం నందు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. ఉపాధ్యాయురాలు హరిప్రియ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్, డిప్యూటీ డిఈఒ లక్ష్మీరాజం, ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, గడప రఘుపతిరావు, కాపిల్ల నరేష్, కుమారస్వామి,ఆకుల రజిత, అన్నాడి రజిత పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కార్యాలయంలో వాకర్స్‌కు టీ షర్ట్‌లను పంపిణీ చేశారు. తెలంగాణ చౌక్ నుంచి రాజన్న ఆలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం వాకర్స్‌కు ప్రముఖ మానసిక వైద్య నిపుణులు, మానసిక ప్రశాంతత గురించి తెలిపారు. గుండె వైద్య నిపుణులు నడక ద్వారా గుండె ఆరోగ్యం మెరుగు పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వేములవాడ పట్టణ రూరల్ అధ్యక్షులు, క్లబ్ సభ్యులు, వాకర్స్ పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి అందరికీ ఆదర్శప్రాయం

వేములవాడ, ప్రభాతవార్త:



ఆదికవి వాల్మీకి మహర్షి అందరికీ ఆదర్శప్రాయమని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, సిరిసిల్ల జిల్లా బిజెపి ఎస్సీ మోర్చ అధ్యక్షులు సంటి మహేష్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సిరిసిల్ల జిల్లా బిజెపి ఎస్సీ మోర్చ అధ్యక్షులు సంటి మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

## విద్యార్థి జ్ఞాపకార్థం క్రీడా దుస్తుల పంపిణీ

ప్రభాతవార్త కొనరావుపేట:

స్నేహితుని జ్ఞాపకార్థం క్రీడా దుస్తులను పంపిణీ చేసిన స్నేహితులు కొనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో విద్యను అభ్యసించి రోడ్డు ప్రమాదంలోమృతి చెందిన దండు సంజయ్ అనే విద్యార్థి జ్ఞాపకార్థం అతని టెన్త్ క్లాస్ మిత్రులు పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ యువజన సంఘం నాయకులు చిట్నేని శివతేజ రావు మాట్లాడుతూ విద్యార్థులు స్నేహానికి ఉన్న విలువ కోట్లు ఇచ్చిన రాదని స్నేహితునికి కష్టం వస్తే తోటి స్నేహితులు ఆదరించాలని విద్యలో పోటీగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



# దళితుడు సర్వోన్నత న్యాయస్థానంలో సీజేఐగా కూర్చుంటే ఓర్వలేక దాడి

- సీఐజేఐపై దాడంటే భారత రాజ్యాంగంపై దాడి చేయడమే
-దాడి చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి
-తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



దళితుడు సర్వోన్నత న్యాయస్థానంలో సీజేఐగా కూర్చుంటే ఓర్చుకోలేక దాడికి పాల్పడ్డారని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ వారసుడు ఆ రాజ్యాంగం అమలులో ఉన్న 78 సంవత్సరాల భారతావనిలో అంబేద్కర్ వారసుడైన ఒక భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై దాడికి యత్నించడం అంటే ఇది భారత రాజ్యాంగంపై దాడి చేయడమేనని అన్నారు. ప్రతి ఒక్కరి హక్కులను, న్యాయాన్ని రక్షించే సర్వోన్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిపై అందరూ చూస్తుండగానే అవమానకర రీతిలో షూస్ తీసి విసిరేసే ప్రయత్నం చేసిన ఒక మానవ మృగం, మతోన్మాది మీద వెంటనే క్రిమినల్ కేసులు పెట్టి అత్యంత కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక ఆధిపత్య ధోరణితో, అహంకారంతో రాజ్యాంగ పదవిలో ఉన్న ప్రధాన న్యాయమూర్తిపై దాడిని చూస్తే మతోన్మాదం ఒక శక్తిగా దేశంలో చెలరేగుతుందని కళ్లకు కట్టినట్టు కనబడుతుందన్నారు. న్యాయాన్ని రక్షించే వారికే న్యాయం జరగాలని పోరాటాలు చేసే స్థాయికి భారతదేశం ఎదుగుతుందని అనిపిస్తుందన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ దాడి దేశద్రోహంగా పరిగణించి దేశద్రోహం కేసు పెట్టి దాడి చేసిన వ్యక్తిని అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# బెస్ట్ అవైలబుల్స్ స్కూల్స్ బిల్లులను చెల్లించకపోతే ఆందోళన తప్పదు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యార్థులకు బిల్లులు చెల్లించకుండా విద్యార్థులను విద్యకు దూరం చేస్తూ వారిపట్ల వివక్షత చూపుతుందని ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం పేర్కొన్నారు. గత 35 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నదని, కానీ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన రీయంబర్స్మెంట్ బకాయిలను చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా మూసివేతకు సిద్ధపడుతున్నాయని అన్నారు. ప్రభుత్వం రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యాలు ప్రభుత్వం ఫీజులు చెల్లించే వరకు విద్యార్థులను పాఠశాలలకు రావద్దని హుకుం జారీ చేశాయని, దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు.



ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలకు నిధులు ఉంటాయి గాని ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులు చదువుకునే బెస్ట్ అవైలబుల్స్ స్కూల్‌కి నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ఖజానా లేదని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా పేద విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ ద్వారా ప్రతి ఏటా 3,500 మంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేస్తున్న ఆశించిన ఫలితాలు రావట్లేదన్నారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయకపోతే ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# గ్రామ సింహాలను నియంత్రించండి

ప్రభాతవార్త కాల్వ శ్రీరాంపూర్:



మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామ సింహాలు పిచ్చలవిడిగా రోడ్లపై తిరుగుతున్నాయి రోడ్లపై ఉండడం వల్ల ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళల్లో భయాందోళనలకు గురవుతున్నారు గ్రామ సింహాలు వాహనదారులను వెంబడించడం వల్ల వారు ఆందోళన గురై ప్రమాదాల బారిన పడుతున్నారు పాఠశాలకు వెళ్లే చిన్నపిల్లల పై గ్రామ సింహాలు దాడి చేసి గాయాల పాలు చేస్తున్నాయి వీటివల్ల రేబిస్ వ్యాధి వచ్చి చనిపోయే ప్రమాదం ఉండగా ఎవరు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు అంటున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# వీధి చిరు వ్యాపారులకు స్కానర్లు అందజేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని వీధి చిరు వ్యాపారులకు డిజిటల్ లావాదేవీల కోసం పోస్ట్ ఆఫీస్ జారీ చేసిన క్యూ ఆర్ కోడ్ స్కానర్లను మంగళవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ అందజేశారు. కమిషనర్ మాట్లాడారు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందటంలో పోస్ట్ ఆఫీస్ సేవలను ఉపయోగించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాంక్ మేనేజర్ రాజేశ్ మాట్లాడుతు పేమెంట్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న అకౌంట్, జీవనజ్యోతి బీమా , ప్రమాద బీమా, డిజిటల్ లావా దేవిలు వినియోగించుకోమని సూచించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ అలీమోద్దీన్, క్రాంతి కుమార్, మెప్మా సి. ఓ స్వరూప ,ఆర్ పి లు, మహిళలు, పోస్టల్ సిబ్బంది శ్రీకాంత్ ,మోనిక, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2లో క్వార్టర్ కౌన్సెలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీలలో ఖాళీ క్వార్టర్లకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. స్థానిక సీఈఆర్ క్లబ్‌లో ఈ కౌన్సెలింగ్ చేపట్టారు. ఈ కౌన్సెలింగ్‌లో ఆర్జీ 2, ఓసిపి 1, జిడికె 11వ గనులలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు. 149 మంది ఉద్యోగులు క్వార్టర్లకు దరఖాస్తు చేసుకొగా, 74 మంది ఉద్యోగులు హాజరయ్యారు. వీరిలో 53 మంది ఉద్యోగులు క్వార్టర్లు పొందారు. ఈ కౌన్సెలింగ్‌లో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ఎస్టేట్స్ అధికారి సునీత, డివైపిఎం వేణుగోపాల్, ఈఈ సివిల్ రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇతర సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామాయణ మహా కావ్య రచయిత వాల్మీకి మహర్షి జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ మహనీయుని చిత్రపటానికి అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరి ఉమా మహేశ్వర్ రావు, అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , ఎ సి పి శ్రీ హరి , రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు , ఎ ఇ తేజస్విని, టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , మెప్మా టి ఎం సి మోనిక తదితరులు పాల్గొన్నారు.



మంథని వార్త

# రెడ్డి సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తా

ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త;



మంథని రెడ్డి సంఘం అభివృద్ధికి తాను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంథని రెడ్డి సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం రెడ్డి సంఘ సభ్యులు ఐటీ మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాదులోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మంథని రెడ్డి సంఘం అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందించాలని మంత్రిని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని రెడ్డి సంఘం అభివృద్ధికి తాను పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షులు ఎమ్మెస్ రెడ్డి, సభ్యులు శీలం జనార్దన్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, ఎలుక సత్తిరెడ్డి, లంబు ప్రభాకర్ రెడ్డి, బెల్లంకొండ రవీందర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# యువకుడి నేత్రాలు సజీవం

మంథనిరూరల్ ప్రభాతవార్త:



తాను మరణించి మరో ఇద్దరికి చూపు ప్రసాదించిన యువకుడు. మంథని మండలం ధర్మారం గ్రామానికి చెందిన అక్కపాక గణేష్ ఇటీవలే మరణించగా, కుటుంబ సభ్యులు మృతుడు గణేష్ నేత్రాలు దానం చేసేందుకు ముందుకు వచ్చారు. హైదరాబాదులోని రమణయ్య ఇంటర్నేషనల్ ఐ బ్యాంకులో మృతుడు గణేష్ నేత్రాలు దానం చేశారు. తాను మరణించి మరో ఇద్దరికి చూపు ప్రసాదించిన గణేష్ ను గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు.

# సీట్ల కోసం బస్సు డిపో వద్దకు ప్రయాణికులు రావద్దు

డిఎం శ్రావణ్ కుమార్

మంథని ప్రభాతవార్త:



బస్సులో సీట్లు ఆపుకోవడానికి ప్రయాణికులు ఎట్టి పరిస్థితుల్లో బస్ డిపో వద్దకు రాకూడదని మంథని డిఎం శ్రావణ్ కుమార్ తెలిపారు. హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు బస్సులో సీట్లు ఆపుకోవడానికి బస్ డిపోకు వచ్చి ఆవరణలో ఉండే బస్సుల్లో ఎక్కి సీట్లు ఆపుకొని వెళ్లే పద్ధతికి ఇకనుండి కొనసాగదని ప్రయాణికులు తప్పనిసరి బస్టాండ్ లోనే బస్సులో ఎక్కాలని ఆయన తెలిపారు. బస్ డిపో వద్ద ప్రయాణికులు బస్సులు ఎక్కి సీట్లు ఆపుకునే పద్ధతి ఇకనుండి ఉండదని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా బస్ డిపో నుండి బస్టాండ్ వరకు హైదరాబాద్ వెళ్లే బస్సుల డ్రైవర్లు కండక్టర్లు మధ్యలో ఎవరిని ఎక్కించుకోరని ఆయన తెలిపారు. ఈ విషయంలో ప్రయాణికులు డిపో సిబ్బందికి సహకరించాలని కోరారు.

# మంత్రి అడ్లూరి పై పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన నాయకులు

పెగడపల్లి, ప్రభాతవార్త:

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనూషిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతు గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ జూబ్లీహిల్స్ జరిగిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పై పొన్నం ప్రభాకర్ చేసిన అనుషిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అట్టి వ్యాఖ్యలను మంత్రి పొన్నం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు తడగొండ తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, అధికార ప్రతినిధి పూసల తిరుపతి, నాయకులు కడారి తిరుపతి, చెట్ల



కిషన్, తోట మల్లేశం ఆకుల విష్ణు, ఐలేని వంశీధర్ రావు, ముదిగంటి పవన్ రెడ్డి ,మేక తిరుపతిరెడ్డి, నీరటి రాజ్ కుమార్, మందపల్లి అంజయ్య, మోదుంపల్లి అంజయ్య , బొడ్డు రమేష్, బుర్ర సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో లలితా సహస్రనామ పారాయణం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



కోజగిరి పౌర్ణమి సందర్భంగా మంగళవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో మహిళలచే సామూహిక లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. దసరా తర్వాత వచ్చే పౌర్ణమిని కోజగిరి పౌర్ణమిగా పండితులు అభివర్ణిస్తారని ఈ సందర్భంగా వాసవి మాతాలయంలో సాయంత్రం ప్రత్యేక పూజల అనంతరం మహిళలు లలిత సహస్రనామ పారాయ్ణణ నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో పాలలో చంద్రబింబాన్ని చూసి మహిళలు తీర్థప్రసాదాలు స్వీకరించారు. దాని వల్ల లక్షి ్మ కటాక్షం పొందుతారని లోక కళ్యాణం కోసం లలిత సహస్రనామం పారాయణం నిర్వహించినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో వైశ్య మహిళలు, యువతులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం

ధర్మపురి, ప్రభాతవార్త:



రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పట్ల బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచిత వాక్యాలు చేశారని, అందుకు నిరసనగా దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ధర్మపురి పట్టణంలో పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇట్టి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని, పొన్నం ప్రభాకర్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. దళితులు అంటే చిన్న చూపు చూడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రమేష్, పోచయ్య, శ్రీనివాస్, రవికుమార్, లక్ష్మణ్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై మొరం,జెసిపి ప్రజలకు అంతరాయం

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో రోడు పైనే ఒకపక్క మొరం పోసి, మరోపక్క జెసిపి నిలపడంతో స్కూల్ బస్సు కు వాహన దారులకు ఇబ్బందులకు గురవుతున్నారు. మొరం పోసి నాలుగు నెలలు అవుతున్న ప్రజలకు అంతరాయం ఏర్పడుతున్న గ్రామ నాయకులు, అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇకనైనా స్పందించి రోడ్డుపై ఉన్న మొరంను తొలగించి వాహనదారుల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## బాల్య వివాహ , ఫోక్సో చట్టంపై అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



బాల్య వివాహ నిరోధక చట్టం, ఫోక్సో చట్టం, బాల కార్మికుల నిషేధ చట్టాలపై మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చైల్డ్ హెల్ప్ లైన్ అధికారి సామల రాజేశం మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1098 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 18 సంవత్సరాల లోపు బాల బాలికల కోసం జాతీయస్థాయిలో 24 గంటలు పనిచేస్తుందని సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి పిల్లల రక్షణ మరియు సంరక్షణ కొరకు పనిచేయడం జరుగుతుందన్నారు. అత్యవసర పరిస్థితిలో బాలబాలికలు 1098కి కాల్ చేయాలని సూచించారు. బాలికలకు 18 సంవత్సరాల లోపు పెళ్లి చేయడం వల్ల శారీరక, మానసిక సమస్యలు ఉత్పత్నం అవుతాయని అందువల్ల బాల్యవివాహాలు చేయవద్దని సూచించారు. పిల్లలను ఎవరైనా దత్తత తీసుకోవాలనుకుంటే చట్ట ప్రకారం తీసుకోవాలని అన్నారు. అనంతరం బాల్య వివాహ నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, సూపర్వైజర్లు నరేందర్, పోచమ్మ, శారద, స్టాఫ్ నర్స్ జ్యోతి, ఫార్మసిస్ట్ లత, ల్యాబ్ టెక్నీషన్ సురేష్, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పాలి

**ధర్మపురి, ప్రభాతవార్త:** నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పట్ల బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచిత వాక్యాలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని, మంత్రి లక్ష్మణ్ కుమార్ కు వెంటనే ఆయన క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ డిమాండ్ చేశారు. ధర్మపురి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం ఆయన పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ మంత్రి లక్ష్మణ్ కుమార్ 2009 నుండి ధర్మపురి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని అలాంటి నాయకుడిని మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచిత వాక్యాలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లక్ష్మణ్ కుమార్ ద్వారా పార్టీ పరంగా క్రమశిక్షణ నేర్చుకున్నామని, అలాంటి వ్యక్తి గురించి తప్పుగా మాట్లాడడం కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నామని పేర్కొన్నారు. వెంటనే లక్ష్మణ్ కుమార్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కు రవీందర్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, శ్రీపతి సత్యనారాయణ, కస్తూరి శ్రీనివాస్, సంగనబట్ల నరేందర్, స్తంభంకాడి గణేష్, రాపర్తి సాయి, గరిగె రమేష్, రఫీయొదిన్ ,సుముక్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటూ బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదులో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనున్న సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మంత్రిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి పై పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై దళిత సంఘాల మండిపాటు

మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి

ఎండపల్లి ప్రభాతవార్త,



మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి అడ్లూరీ లక్ష్మన్ కుమార్‌ను దున్నపోతు అని వ్యాఖ్యానించాడు. అన్న విషయం సోషల్ మీడియా ద్వారా దళిత సంఘాలకు చేరడంతో దళిత సంఘాలన్నీ ముఖ్యంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన సంఘాలు మండిపడుతున్నాయి. దళితులపై చిన్న చూపు వివక్షత ఇంకా కొనసాగుతూ ఉండడం తమను బాధిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తు, ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఖండిస్తున్నారు, మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ అవమానపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలకు గాను వెంటనే క్షమాపణ చెప్పాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని దళిత సంఘాల రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు ముల్కల గంగారం హెచ్చరించారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు) బి రాజా గౌడ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రతి ఆసుపత్రి ఎస్టాబ్లిష్మెంట్ క్లినికల్ నిబంధనలు పాటించాలని లేనిచో ఆయా ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల బి రాజా గౌడ్ పేర్కొన్నారు. ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ పై తగిన శ్రద్ధ వహించాలని, వెంకటరమణ బయో మెడికల్ వేస్ట్ ఇన్సినరేషన్తో టైయాప్ కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి ,ఆర్ఎంఒ డాక్టర్ సుమన్, ఐఎంఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్, మున్సిపల్ కమిషనర్లు హెచ్ ఎం స్పందన, మోహన్, మనోహర్, రవీందర్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, వెంకటరమణ ఇన్సురనేషన్ సిబ్బంది, క్లినికల్ ఎస్టాబిష్మెంట్ యాక్ట్ పర్యవేక్షకులు కుతుబుద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్‌లు కటుకం భూమేశ్వర్, తరాల శంకర్ హెచ్ ఈ ఓ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ స్వీకరణకు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపిటిసి స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎంపీడీఓ, ఎంపీఓలకు అందించాలని అన్నారు. ప్రతి మండలం ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు నియామకం పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా పటిష్ట శిక్షణ అందించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉప సంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై పూర్తి శిక్షణ అందించాలని అన్నారు. మండలాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు అందరికీ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వీస్ ఓటర్లకు, పీడి యాక్ట్ కింద అరెస్టైన వారికి, ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయడం జరుగుతుందని, మన ఓటర్ జాబితా పరిధిలో పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాల్సిన వారి పేర్లు రౌండాఫ్ చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందించాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ , ప్రచారాలు అనుమతి లేవని, అభ్యర్థి తో పాటు 3 మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారానికి అనుమతి మంజూరు చేయాలని, సౌండ్ సెట్, వాహనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలని, ఎక్కడ కూడా పోటీదారులకు ఒకే రూట్ లో సమావేశాలు ర్యాలీలో నిర్వహణకు అనుమతి జారీ చేయవద్దని అన్నారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ఓట్ల కోసం కుల,మత విద్వేశాలు రెచ్చగొట్టకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. అధికారులు ఎన్నికల విధులను తమకు కేటాయించిన బుక్ లెట్ లోని నిబంధనల ప్రకారం పటిష్టంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఒ వీర బుచ్చయ్య, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చాగంటి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలి

**రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి, ప్రభాతవార్త:**



ధర్మపురి క్షేత్రంలో ప్రముఖ ప్రవచకులు చాగంటి కోటేశ్వరరావు నిర్వహిస్తున్న ప్రవచన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు. ధర్మపురి క్షేత్రంలో ఈనెల 11, 12 రెండు రోజులు చాగంటి కోటేశ్వరరావు చే నిర్వహించనున్న ప్రవచన కార్యక్రమం కోసం చేపడుతున్న ఏర్పాట్లను మంత్రి లక్ష్మణ్ కుమార్ మంగళవారం స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. భక్తుల వసతి, పార్కింగ్, తదితర ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే జగద్గురు శంకరాచార్యులు ఈనెల 19న వేములవాడ దేవస్థానానికి వస్తున్నారని, ఈనెల 20న ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం దర్శనం కోసం ఆహ్వానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, చీపిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా విధులు కేటాయించబడిన అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్సెస్, రవాణా, శిక్షణ, సామాగ్రి నిర్వహణ, ఖర్చుల పరిశీలన, పరిశీలకులు, బ్యాలెట్ పేపర్ పోస్టల్ బ్యాలెట్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్ లైన్, ఫిర్యాదులుపరిష్కారాలు, ఓటర్ స్లిప్పుల పంపిణీ, నివేదికలు, వెబ్ కాస్టింగ్, ఫలితాల పర్యవేక్షణ అంశాలకు సంబంధించి నోడల్ అధికారులను నియమించామని తెలిపారు. ఈ విధులు




కేటాయించబడిన అధికారులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎలాంటి పొరపాట్లకూ తావు లేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనరాదని, అటువంటి వారిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఇప్పటికే శిక్షణలో పూర్తి చేసామని, ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్స్ ల కొరత లేదని తెలిపారు. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా సాగేలా సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు,జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి







ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా నిర్వహించారు. రథంపై ఉభయదేవేరులతో పాటు గోదాదేవి సమేత శ్రీవారిని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ , ఆర్డీఓ వెంకటేశ్వర్లు సహా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. వేలాది భక్తులు మంగళహారతులు సమర్పిస్తూ స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, పుణ్యాహవాచనాలు నిర్వహించి, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ కట్టుదిట్టంగా నిర్వహించారు .

## శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు.మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి, బోయవాణిగా జీవితం గడిపి, సప్త ఋషుల బోధనలతో మహర్షిగా మారి ఆదికావ్యం రామాయణం అనే అమరగ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి ప్రతి ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు రవి, నాగేశ్వరరావు, ఆర్.ఐ రమేష్, ఏ. ఓ పద్మ,జిల్లా పోలీసు అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం ప్రాంతంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, దుర్గయ్య పల్లిలోని అప్పర్ ప్రైమరీ స్కూల్, గాంధీ పార్క్ వద్ద ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో చేపట్టిన కాంపౌండ్ వాల్, భవన నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. దుర్గయ్యపల్లి, గాంధీ పార్క్ పాఠశాల అభివృద్ధి కోసం అందించిన ప్రతిపాదనలను పరిశీలించిన కలెక్టర్ అవసరమైన నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిఈ అప్పల్ నాయుడు, ఎఈ నరేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత పరాయికరణ పై ఉద్యమిద్దాం

**కొమురం భీమ్ ఆశయాలు కొనసాగిద్దాం.**
**కొమురం బీమ్ 85 వర్ధంతి వేడుకలు.**
**జల్ జంగిల్ జమీన్ నినాదంతో ముందుకు సాగుదాం.**
**ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ.**

వెంకటాపురం,ప్రభాతవాజ్జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసీలు పోరుబాటకు సిద్ధం కావాలని ఐక్య ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. వెంకటాపురం మండల కేంద్రంలోకొమురం బీమ్ 85 వర్ధంతి వేడుకలు కొమురం బీమ్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొమురం బీమ్ విగ్రహానికి ఐక్య ఆదివాసీ సంఘాలు,ఐక్య ఉపాధ్యాయ సంఘాలు మహిళా శక్తి పూల దండలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఐక్య ఆదివాసీ సంఘాల నాయకులు పూనేం రామచంద్రం, పర్షిక సతీస్,చింత సమ్మయ్య,కుంజ మహేష్,చిరంజీవి కొమురం బీమ్ ఆశయాల పై మాట్లాడారు.ఆదివాసీ హక్కుల కోసం కొమురం బీమ్ అలుపెరగని పోరాటం చేశారన్నారు.కొమురం బీమ్ బాటలో ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.5 వ షెడ్యూల్డ్ ప్రాంతంలో రాజకీయ రిజర్వేషన్లు ఆదివాసులకు వ్యతిరేకంగా ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు .ఏజెన్సీ ప్రాంతంలోకి గిరిజనేతరులు రావడం చట్ట విరుద్ధమని 1/70చట్టం తెలుపుతుందన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతంలోకి గిరిజనేతరుల ప్రవేశం నిషేధమని చట్టం చెప్తుంటే గిరిజనేతరులకు రాజకీయ రిజర్వేషన్లు ఎలా ప్రకటిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలను వెంకటాపురం వాజేడు మండలాల్లో నిలుపుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఏజెన్సీ ప్రాంతంలో భూముల



పరాయికరణ విపరీతంగా పెరిగిపోతోందని, ప్రభుత్వం మా ప్రాంత భూముల పరాయికరణపై ప్రత్యేక కమిషన్ వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోకుంటే కొమరం భీమ్ స్ఫూర్తితో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.ఐక్య ఉపాధ్యాయులు పాయం నాగేశ్వరరావు,పశువుల సూర్యనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమే ఆదివాసీలదని రాజ్యాంగం పేర్కొంటోంది అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలకు కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలు అదివాసిలకే చెందేలా ప్రత్యేక చట్టం తీసుకొచ్చేందుకు చొరవతీసుకోవలని కోరారు.ఈ కార్యక్రమంలో కనితి వెంకటకృష్ణ ,తుర్స కృష్ణ బాబు, తాటి రాంబాబు, ఉండం ప్రసాద్ ,సురిటి దీపక్ ,తాటి నాగరాజు, గట్టుపల్లి సంజయ్ ,సోర్లం నరసమ్మ,అట్టం అంజలి కుమారి,ఇర్ప లక్షి ్మ,చంటి,బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పక్కాగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలి.**
**అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ.**
**ప్యాడీ క్లీనర్లతో శుభ్రం చేసిన నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కోనుగోలు చేయాలి.**
**షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి.**
**ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ,**
**అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**



ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త ఏటూరునాగారం రైతు వేదికలో మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం , తాడ్వాయి, గోవిందరావుపేట పరిధిలోని వివిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ (వానకాలం) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష ్యంగా 175 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 175 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని,రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు





కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సైతం గన్ని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.వానకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో వాట్స్ అప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళా బ్లూ కోర్టు సేవలు ప్రారంభించిన సీఐ పులి వెంకట్

శంకరపట్నం, ప్రభాతవార్త:

మండలంలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో మహిళ పోలీసుల భాగస్వామ్యాన్ని పెంచే ముఖ్య ఉద్దేశ్యంతో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు మహిళా



బ్లూ కోల్ట్స్ విధులను నిర్వహి ంచేందుకు మంగళవారం హుజ రాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసులకు స్కూటీలను అంద జేశారు. సీఐ పులి వెంకట్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర అత్యంత కీలకంగా మారుతోందని తెలిపారు. వీరు బ్లూ కోల్ట్స్ సేవల్లో భాగస్వామ్యం కావడం ద్వారా, వారు బీట్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు, డయల్ 100 కాల్స్ అటెండ్ చేయడం వంటి విధులను మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్ రెడ్డి మహిళా పోలీసులు తదితరులు ఉన్నారు.

# మహిళల భద్రత కోసం మహిళా పోలీసు

వీణవంక, ప్రభాత వార్త:



మహిళల భద్రత కోసం మహిళా పోలీసును ఏర్పాటు చేసినట్లు జమ్మికుంట రూరల్ సిఐ కె. లక్ష్మి నారాయణ అన్నారు. మంగళవారం వీణవంక మండల కేంద్రంలో నీ బస్ స్టేషన్ ప్రాంతంలో వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థినీలతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మిమ్మల్ని కళాశాలల ప్రాంతాలలో, బస్ స్టాండ్ ప్రాంతాలలో లేదా ఒంటరిగా వెళ్తున్న సమయాలలో వేధించిన, వెంటాడిన మీ తల్లిదండ్రులకు చెప్పక పోయిన మా పోలీసులకు 100 డయల్ ద్వారా సమాచారం అందిస్తే వారిని అదుపులోకి తీసుకొని మీ రక్షణ ఇస్తూ చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, దీంతో మహిళా బ్లూ కోట్ ను సద్వినియోగం చేసుకోవాలని అవగాహణ కల్పించారు. గతంలో మాదిరిగా కాకుండా సైబర్ నేరగాళ్లు ఖాతాల నుండి డబ్బులను కొట్టేస్తున్నారని, వినియోగదారులు ఖాతా నెంబర్, ఆధార్ కార్డు నెంబర్ తెలియని వ్యక్తులకు గానీ, వాట్సప్ గ్రూప్ లలో అత్యాశ చూపిన నేరగాళ్లతో జాగ్రత్త పడాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

# చిగురుమామిడి లో మంత్రి పొన్నం దిష్టి బొమ్మ దగ్ధం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ మంగళవారం రోజున బస్టాండ్ ఆవరణం లో దగ్ధం చేశారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పొన్నం ప్రభాకర్ మంత్రి పదవి నుండి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పై “వాడు దున్నపోతు గాడు“ అని మాట్లాడిన బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని చిగురు మామిడి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ దిష్టి బొమ్మ దగ్ధం కార్యక్రమంలో వెంకటస్వామి ఎం ఎస్ పి రాష్ట్ర కన్వీనర్ మారపల్లి శ్రీనివాస్ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు చిగురుమామిడి మండలం కన్వీనర్ జిల్లల రమేష్ కోహెడ శ్రీనివాస్, ఖాతా మల్లయ్య, బెజ్జంకి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.